www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 64 ఆదివారం, జులై 19, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad


రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం





భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం

తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం

అరగంటలోపే సరిదిద్ది పూర్తి చేసిన షార్

ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం

ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

2లో.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

ఉత్తమ నటులుగా మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్.. ఉత్తమ నటిగా యామి గౌతమ్

తెలుగులో పలు విభాగాల్లో సత్తా చాటిన 'పుష్ప 2', 'ఖల్కి', 'కమిటీ కుర్రోళ్లు'

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370', ఉత్తమ వినోదాత్మక చిత్రంగా 'ఖల్కి'

ఉత్తమ దర్శకుడిగా 'అమరన్' చిత్రానికి రాజ్ కుమార్ పెరియసామి



**న్యూఢిల్లీ,జూలై 18 :** 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ మిగతా 2లో...

# గోదావరిలో విషాదం..

## చేపలు పట్టేందుకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి



చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

పోలవరం జిల్లా ఎటపాక లో విషాదకర ఘటన

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు

ఈ ఉదంతం కలచివేసిందన్న పవన్

**పోలవరం జూలై 18 :** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మిగతా 2లో...

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు



జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ

కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా

ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి

తెలంగాణలో లూటీ జరుగుతోంది

మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది

చాయ్ పే చర్చాను మరచిన రాహుల్


**హైదరాబాద్,జూలై 18 :** ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది

మిగతా 2లో...

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం


హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స



2లో.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం



ప్రజల ప్రాణాలతో చెలగామడితే కఠిన చర్యలు

ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం

సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు

వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలిన

అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,జూలై 18 :** ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు.

మిగతా 2లో...

# పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

## త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**హైదరాబాద్‌జూలై 18 :** కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్




దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ -వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లతో కులకుతున్న నేతలు

నేనున్నంత వరకు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల -నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు

అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సిఎం రేవంత్ విమర్శలు

**హైదరాబాద్,జూలై 18 :** దొరల గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవిగా, గాయకుడిగా తెలంగాణ సమాజానికి సుపరిచితులైన ఆయన.. తనకు ఆత్మబంధువని చెప్పారు. ఆయన జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజా గాయకుడు గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు మిగతా 2లో...

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి

ఎదుట ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబెట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు



సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా? 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్ట్రానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు? ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. మీరు

నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు? కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా? నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్ఠమైన చట్టం

మొదటిపేజీ తరువాయి

ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సమీక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట,జూలై 18

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన ప్రక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది. ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు.

ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి

నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# గోదావరిలో విషాదం..

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేశ్ అనే ఐదుగురు ఈ దుర్ఘటనలో మరణించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన ఆర్థిక, నిత్యావసర సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ దారుణ ఉదంతం తనను తీవ్రంగా కలిచివేసిందనిపవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ప్రభుత్వం తరఫున వారికి ఎలాంటి లోటు రాకుండా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సాధారణంగా చేపల వేటకు వెళ్లే ప్రాంతంలో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ప్రభుత్వ సాయం అందేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేస్తూ... మృతుల కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

## హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

## సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స

**న్యూఢిల్లీ,జూలై 18,** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన వైద్యసహాయం అందించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియుతంగా వ్యవహరించా లని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని ఢిల్లీ పోలీసులు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.

### వాంగ్‌చుక్ తరలింపుతో దీక్షకు దిగిన దీప్కే

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఈ ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. ఇక నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ రోజు నుంచి దీక్ష ప్రారంభిస్తున్నాను. వెనకడుగు వేయొద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంతర్‌మంతర్‌కు రావాలని కోరుతున్నాను. జులై 20న జరగాల్సిన పాదయాత్రను కొనసాగిస్తాం అని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని వారాల క్రితం కాక్రోచ్ పార్టీ తొలుత ఢిల్లీలో నిరసనలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారు. జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత మార్చ్ 'చలో సంసద్'ను నిర్వహించనున్నట్లు కాక్రోచ్ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఆ రోజునే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం వాంగ్‌చుక్‌ను ఉంచిన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్ష కారణంగా ఆయన బలహీనపడ్డారు. డీహైడ్రేషన్‌కు గురయ్యారు. నిరంతర వైద్యపర్యవేక్షణ, చికిత్స అందిచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

మొదటిపేజీ తరువాయి

అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయింద్రు అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు. వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక



హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు

బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలివచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పాటించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా? యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా? అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలు, మూడు యూనివర్సిటీలు వచ్చాయా? నెలకు రూ.4వేల భృతి వచ్చిందా? పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా? డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా? పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో మీరే



ఆలోచించాలన్నారు. జిత్తులమారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్ విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువతరంతో

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..?

**- స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**
**- బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18(పీపుల్స్ న్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతోందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పై చదువులు, ఉద్యోగాలు, పోటీ పరీక్షల కోసం అవసరమైన టీసీలు, మెమోలు, ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ముందుగా ఫీజులు చెల్లించాలని కోరుతున్నాయని భూక్య జంపన్న తెలిపారు. ప్రభుత్వ వైఫల్యానికి విద్యార్థులను బలిచేయడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని, అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, కొన్ని కళాశాలలు మూతపడే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని విమర్శించిన భూక్య జంపన్న, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రతి విద్యార్థికి ఎలాంటి ఆటంకం లేకుండా సర్టిఫికెట్లు అందేలా ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే బీఆర్ఎస్ పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని భూక్య జంపన్న హెచ్చరించారు.

# పీఎం పసల్ బీమా తెలంగాణ రాష్ట్రం లో అమలు చెయ్యాలి

**- డా జాడి రామరాజు నేత**



(కన్నాయిగూడెం )ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18 (పీపుల్స్ న్యూస్)
శనివారం రోజున కన్నాయిగూడెం మండలంలోని గుర్రెవుల గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత జిల్లా కన్నాయిగూడెం మండల ఇంచార్జి లింగపల్లి శ్రీనివాస్ హాజరైనారు ఈ కార్యవర్గ సమావేశం ను ఉద్దేశించి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షమా పథకాలు ప్రజలకు బీజేపీ కార్యకర్తలు చెప్పాలని అన్నారు అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం రైతులకోసం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి పసల్ యోజన ద్వారా రైతులు ఎకరాకు 800రూపాయలు చెల్లించిన రైతు ఒకవేళ ప్రకృతి వైపారీత్యాల వలన పంట నష్ట పోతే ఎకరం కు 42000వేలు కేంద్ర ప్రభుత్వం చెల్లించే పథకాలు తెలంగాణ రాష్ట్రం లో అమలు చెయ్యకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదాని అన్నారు అదేవిదంగా భారత దేశం లో 23రాష్ట్రాలు 7కేంద్ర పాలిత ప్రాంతాలలో పీఎం పసల్ భీమా అమలు చేస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాడు తెరాస కానీ కాంగ్రెస్ రాష్ట్రం లో అమలు చెయ్యక పోవడం వలన సంత్సరానికి తెలంగాణ రాష్ట్రం లో 45లక్షల మంది రైతులు పంట నష్టపోతు ఆత్మహత్య లు చేసుకున్నారని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం పసల్ బీమా తెలంగాణ రాష్ట్రం లో అమలు చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల సత్యం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ మండలం ఉపాధ్య క్షులు భాస్కర్ పానుగంటి సంగీత మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట మధుకర్ బీజేపీ బూతు అధ్యక్షులు ఆకుతోట దుర్గాప్రసాద్ ఆలం రాంబాబు పళ్ళ వెంకటేశ్వర్లు అనరు కానీ సత్యం మరుగోని మౌనిక బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మొగుళ్ళపల్లి విద్యుత్ శాఖ నూతన ఏఈగా గుగులోతు నగేష్ బాధ్యతల స్వీకరణ

**-బాధ్యతలు చేపట్టిన ఏఈ గుగులోత్ నగేష్ ను**
**శాలువాలతో ఘనంగా సత్కరించిన విద్యుత్ సిబ్బంది**



మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 18( పీపుల్స్ న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల విద్యుత్ శాఖ నూతన ఏఈగా గుగులోత్ నగేష్ శనివారం విద్యుత్ శాఖ కార్యాలయంలోని తన చాంబర్ లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో భూపాలపల్లి రూరల్ ఇంజనీర్ గా విధులను నిర్వహించిన ఆయన మొగుళ్ళపల్లి విద్యుత్ శాఖ ఏఈగా పదోన్నతి పొందారు. గతంలో ఇక్కడ ఇన్చార్జీ ఏఈగా పని చేసిన సంజయ్ గత నెలలో విద్యుత్ శాఖ ఏఈగా పదోన్నతి పొంది బదిలీపై భూపాలపల్లికి వెళ్లారు. కాగా నూతనంగా మొగుళ్ళపల్లి విద్యుత్ శాఖ ఏఈగా బాధ్యతలను చేపట్టిన గుగులోతు నగేష్ ను విద్యుత్ శాఖ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి, టీఆర్వీకెఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్, లైన్మెన్లు మచ్చ సత్యం, శ్రీనివాస్, అనిల్, ఏఎల్ఎంలు రమేష్, సంపత్ రావు, మహిపాల్, శ్రీనివాస్, శంకర్, ఆన్ మ్యాన్డ్ వర్కర్స్ వేముల కిరణ్ గౌడ్, నరేష్, యుగంధర్, స్పాట్ బిల్డర్లు ప్రసాద్, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

# పసరలో అక్రమ పీడీఎస్ బియ్యం లారీ పట్టివేత

**-.20 టన్నుల ప్రభుత్వ బియ్యం సీజ్.**
**-.పసర ఎస్సై తాజుద్దీన్.**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18( పీపుల్స్ న్యూస్)
పేదల కోసం ఉద్దేశించిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్న లారీని పసర పోలీసులు శనివారం పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పసర – లింగాల రహదారిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఎస్సై తాజుద్దీన్ నేతృత్వంలోని పోలీసులు ఎపి 16 టిఈ 6959 నెంబర్ గల లారీని అనుమానంతో ఆపారు. తనిఖీ చేయగా లారీలో సుమారు 20 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వెంటనే లారీతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేన్ తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ...చత్తీస్గడ్‌కు తలుస్తున్నారు. ఈ బియ్యం చత్తీస్గడ్ రాష్ట్రంలోని కోళ్ల ఫారాలకు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు ములుగు డీ.టీ.ఓ.సతీష్ వెల్లడించారు. పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, అధిక ధరలకు బహిరంగ మార్కెట్‌లో అమ్మేందుకు అక్రమార్కులు ఈ తరలింపునకు పాల్పడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ “ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లి ంచే వారిపై కఠిన చర్యలు తప్పవు. జిల్లా సరిహద్దుల్లో ఇలాంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర తనిఖీలు కొనసాగుతాయి” అని హెచ్చరించారు. ఘటనపై మరింత దర్యాప్తు చేస్తున్నామని, ఈ ముఠాలో ఇంకా ఎవరు ఉన్నారనే కోణంలో ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మద్యం మత్తు.. గంజాయి చిత్తు..!

**పచ్చని సంసారాలను నాశనం చేసుకుంటున్న గ్రామీణ యువత**
**అర్ధాంతరంగా తనువు చాలిస్తున్న యువకులు ఎందరో..!?**
**మానవ సంబంధాలకు తగ్గుతున్న ప్రాధాన్యత**
**మందులు, విందులు, వినోదాలకే జై కొడుతున్న జనం**
**కష్టపడటానికి ఇష్టపడని యువతరం.!?**
**మారాల్సింది.. మార్చుకోవాల్సింది ఎంతో ఉందంటున్న పెద్దలు..**




ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18( పీపుల్స్ న్యూస్)
ఒకపక్క మద్యం మత్తు రోజురోజుకు పెరుగుతుంటే మరొకపక్క గంజాయి ఉగ్రరూపం దాల్చుస్తోంది. దీంతో మద్యం మత్తులో గంజాయి చిత్తులో యువతరం చిత్తుబొత్తు అవుతుంది. దేశానికే పట్టుకొమ్మలుగా ఉన్న పల్లె యువత భవిష్యత్తు రాను రాను బాధాకరంగా మారిపోతుంది. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకుని పెళ్ళాం పిల్లలకు సరైన ఆహారం అందించక వ్యసనాలకు బానిస అవుతూ బతుకును ప్రశ్నార్థం చేసుకుంటున్నారు. కుటుంబ భారాన్న ఈదలేక చతికిలా పడిపోతున్నారు. కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలకు గురవుతూ.. సూసైడ్లు చేసుకుంటూ తమ అర్ధాంగిని, పిల్లలను వదిలి అర్ధాంతరంగా దూరమవుతున్నారు.

**మద్యం మత్తు.. గంజాయి చిత్తు..!**
మద్యం తోపాటు రోజురోజుకు పెరిగిపోతున్న గంజాయి మారుమూల ప్రాంతాలను సైతం వదలడం లేదు. గంజాయికి అలవాటు పడిన బ్రతుకులు క్షణికానందాన్ని పొందుతూ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకుని చాలీచాలని జీతాలతో, జీవితాలతో సంసారాలను నెట్టుకు రాలేకపోతూ.. చెడు దారులను ఎన్నుకుంటున్నారు. పెళ్లిళ్లు చేసుకున్న ఆడపిల్లలకు చుక్కలు చూపిస్తున్నారు. చిన్నతనంలోనే వారిని విదవలుగా మిగిల్చా తీరని దుఃఖాన్ని కలిగిస్తున్నారు.

**విందులు వినోదాలకు అధిక ప్రాధాన్యత..**
నేటి పరిస్థితుల్లో ముఖ్యంగా యువత విందులు, వినోదాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. పని బాట లేకుండా తిరుగుతూ రోజును టైంపాస్గా మార్చుకుంటూ సాయంత్రం కాగానే ఏదో ఒక విధంగా విందు మద్యానికి బానిసవుతూ బంగారు జీవితాన్ని రోడ్డుపాలు చేసుకుంటున్నారు. కష్టపడే తత్వాన్ని అలవర్చుకోకుండా పెద్దలు చెప్పిన మాటను పెడచెవిన పెడుతూ దోస్తులతో చెడుతిరుగులు తిరుగుతూ పనికిమాలిన విందులకు జై కొడుతూ చిందులు చేస్తున్నారు. కష్టపడాల్సిన వయసులో కష్టపడకుండా బరువు బాధ్యతలేని జీవితాలను అలవాటు చేసుకుంటున్నారు. తద్వారా అనతి కాలంలోనే అనేక అనర్ధాలను చవి చూస్తూ వ్యసనాలకు బంగారాన్ని తాకట్టు పెడుతూ అప్పుల్లో కూరుకుపోతూ అడివాసాల పాలవుతున్నారు.

**తగ్గిపోతున్న మానవ సంబంధాలు..!**
పెద్దలను గౌరవించడం పిల్లలను ప్రేమించడం మర్చిపోతున్న నేటి సమాజం మానవ సంబంధాలకు ప్రాధాన్యత తగ్గించుకుంటూ వస్తుంది. ప్రతి ఒక్కరు కమర్షియల్ గా మారడంతో ఆర్థిక సంబంధాలకు ప్రాధాన్యత ఇస్తూ మహానటులుగా మారి నటిస్తున్నారు. పైసా కోసం ఎన్ని పాట్లయినా సరే పడుతున్నారు తప్ప సరేనా మార్గంలో నడవడానికి ఇష్టపడడం లేదు. కనీసం తాను పెళ్లి చేసుకున్న పెళ్ళాం పిల్లల ఏం తింటున్నారో కూడా తెలియని పరిస్థితుల్లో ఉండి విందులు చిందుల్లో తేలి ఆడుతున్నారు. వావి వరసలు మరిచి మానవ సంబంధాలను దిగజార్చుతున్నారు. అంతేకాకుండా తమ సాంప్రదాయ పదాలైన రొట్టెలు, ఎడ్లు, దంతే కొట్టడం అంటే కూడా తెలియడం లేదు. మనిషి ఆలోచన విధానం మారాలని, తన కర్మలను సరైన మార్గంలో నడిపించడానికి ప్రయత్నించాలని, ప్రతి ఒక్కరూ మానవ సంబంధాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మన పెద్దలు సూచిస్తున్నారు. అంతేకాకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తమ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని, మూలాలను ఎంత మాత్రం మరవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.


# పీపుల్స్ న్యూస్ ఎడిటర్ ఎం.డి. కొత్తోలు శ్రావణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**-మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రావణ్.**



మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో జూలై 18 (పీపుల్స్ న్యూస్)
పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. కొత్తోలు శ్రావణ్ కుమార్ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభివాదం చేసిన అనంతరం కమిషనర్ సుమతి శ్రావణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే వార్తలను అందిస్తూ, బాధ్యతాయుతమైన జర్నలిజంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, పీపుల్స్ న్యూస్ మరింత అభివృద్ధి చెందాలని, శ్రావణ్ కుమార్ వ్యక్తిగతంగా మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రావణ్ కుమార్ కమిషనర్ సుమతికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు.

## ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇంచార్జీలతో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్



**రామగుండం,జులై 18:-** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి నియోజకవర్గ ఇంచార్జీలతో ఎస్ఐఆర్ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 3వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఫారాలను పరిశీలించి పూర్తి చేయాలని, బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంచార్జీలకు దిశానిర్దేశం చేశారు.

## గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం

**- సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్**



**తుర్కపల్లి , జులై 18 :** జిల్లాలోని అగ్రగామిగా నిలిచేందుకు అభివృద్ధికి గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానిక సర్పంచ్ రాగుల లక్ష్మి రామచంద్రయ్య అన్నారు. శనివారం ఇంద్రనగర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాన్ని జిల్లాలోంచిందుకే తమ సయ శక్తుల కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామస్తులు సంక్షేమ అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందించి గ్రామ ప్రజలకు సేవలు అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో అట్టి నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లపు యాదలక్ష్మి రాములు, వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్, డాగ్ నాగేష్, మోర శ్రీను ,మోర శిరీష, మోర విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అంతా అవినీతే: ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జూలై 18 ):** బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అంత అవినీతే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువల పునర్నిర్మాణం కోసం నాటి సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 280 కోట్ల రూపాయలు ఎక్కడ పోయాయో, ఏమయ్యాయో అతి గతి తెలియకుండా ఉందని ఆరోపించారు. శనివారం చిట్యాల మండలంలోని బొంగోని చెరువు గ్రామంలో 63 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు నేనుకూడా ఎమ్మెల్యేగా ప్రభుత్వంలో ఉన్నప్పటికీ అట్టి నిధులు ఏమయ్యాయో తనకు కూడా తెలియదన్నారు. పొద్దున లేచిన దగ్గర్నుంచి బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వ పై అర్థంలేని, పసలేని ఆరోపణలు చేయడమే తప్ప వేరే పని లేదని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని 10 ఏళ్ల కాలంలో సంక్షేమ పథకాల పేరిట అవినీతి, దోపిడి చేశారని ఆయన దుయ్యబట్టారు. బొంగుని చెరువు గ్రామానికి పిలాయిపల్లి కాలువ నీటిని అందించడంతో పాటు త్రాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానన్నారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటామనే అర్హులందరికీ మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టే నాటికి 8 లక్షలు కోట్లు అప్పు ఉందని రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తూ హామీల అమలుకు కృషి చేస్తున్నాడన్నారు. ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలను ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు కచ్చితంగా ఇచ్చి తీరుతామని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు అమలు చేస్తూ సంక్షేమ ప్రభుత్వంగా అన్ని వర్గాల చేత గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య, ఉప సర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘుమా రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటన్ వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, నాయకులు పాటి నర్సిరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**... రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను సాగు చేయాలి**

**నేలకొండపల్లి మండలంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం/ నేలకొండపల్లి, జూలై 18/(పీపుల్స్ న్యూస్ )** ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రూ. 177.20 లక్షల అంచనా వ్యయంతో కోనాయిగూడెం నుండి నాచేపల్లి వయా ఆరెగూడెం, గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం వరకు గల బి.టి రోడ్డులో వంతెన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సదాశివపురం లో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యలయం భవనం ను, అంతకుముందు కోరట్లగూడెం గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లలను మంత్రి ప్రారంభించారు. అలాగే వివిధ రకాల వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అనేక రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, మౌళిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి రహదారిని దశలవారీగా సిమెంట్ రోడ్డుగా మార్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులైన పేదలకు ఇప్పటికే వైద్య సహాయం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన ఖర్చుతో సమానంగ రెండున్నర సంవత్సరాల్లోనే వైద్య సహాయాన్ని ప్రజలకు అందించడం ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద కుటుంబాలు కూడా పెద్దవారు తినే నాణ్యమైన సన్నబియ్యాన్ని పొందేలా రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. గతంలో రేషన్ కార్డులు పొందలేకపోయిన అర్హులైన కుటుంబాలకు ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ప్రతి ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు విడతల వారీగా ఎలాంటి మధ్యవర్తులు, అవినీతి లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. మొదటి విడత అనంతరం రెండో, మూడో, నాలుగో విడతల నిధులు కూడా దశలవారీగా విడుదల చేసి ప్రతి అర్హత పేద కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలున్నందున నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటల సాగుపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల భూమికి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కేవలం బోరు నీటిపై ఆధారపడి మొత్తం విస్తీర్ణంలో సాగు చేపట్టడం ప్రమాదకరమని, తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే మధ్యలో నీటి కొరత ఏర్పడి పంటలు నష్టపోయే అవకాశం ఉందని సూచించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత పెరిగితే సాగునీటి సరఫరాకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, రైతులు ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను నివారించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధం

**- త్రిముల్గిరి ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు**











**మల్కాజిగిరి కమిషనరేట్,క్రైమ్ బ్యూరో జూలై 18 (పీపుల్స్ న్యూస్) :** మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని త్రిముల్గిరి ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు అన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ట్రాఫిక్–× డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, వారి ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శనివారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరిలి పరిధిలోని లికేంద్రీయ విద్యాలయ, తిరుమలగిరిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అలాగే హెల్మెట్ , సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం, లేన్ క్రమశిక్షణను అనుసరించడం, జీబ్రా క్రాసింగ్‌ల వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అవగాహన కల్పించారు. చట్టబద్ధమైన వయస్సు పూర్తి చేసి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు ,. రోడ్డు భద్రతపై పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. తాము ట్రాఫిక్ నియమాలను పాటించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు , పాఠశాల యాజమాన్యం నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఐ.వి. రమణయ్య, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి సబ్–ఇన్స్పెక్టర్లు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి , పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిపురంలో అతిసారానికి నీటి కలుషితమే కారణమని భావిస్తున్నాం



**విజయవాడ, జూలై 18:** నగరంలోని గిరిపురంలో డయేరియా ప్రబలడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీఎమ్‌హెచ్‌ఓ) శ్రావణ్ కుమార్ (శనివారం) గిరిపురంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. అనంతరం డీహెమ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ.. గిరిపురంలో నీటి కలుషితం కారణంగా అతిసారం వచ్చినట్లు భావిస్తున్నామని.. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. ఈ పరిస్థితిని జిల్లా కలెక్టర్ ప్రతి నిమిషం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని శ్రావణ్ తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి హౌస్ టు హౌస్ సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎవరికైనా వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య శిబిరాల్లో చికిత్స అందిస్తున్నారన్నారు. తీవ్రంగా ఉన్న బాధితుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారని వెల్లడించారు. గిరిపురంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని.. మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిశుభ్రత చాలా తక్కువగా ఉందని.. వర్షం వచ్చినప్పుడు నీరు నిలవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని డీహెమ్‌హెచ్‌ఓ తెలిపారు. మున్సిపల్ అధికారులు రక్షిత నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. నీటిని బాగా మరిగించి, చల్లార్చిన తర్వాతే తాగాలని.. ఇలా చేయడం వల్ల 99.9% అనారోగ్య సమస్యలు రావని సూచించారు. ప్రస్తుతానికి మాంసాహారం మానేసి. శాఖాహారం, సాఫ్ట్ డైట్ మాత్రమే తీసుకోవాలన్నారు. అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర ముందస్తు మందుల కిట్‌లను పంపిణీ చేశామని డీఎమ్‌హెచ్‌ఓ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# పొగాకు, ఆక్వా రైతులను ఆదుకోండి
# నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

**అమరావతి:** అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను కేంద్రమంత్రి దృష్టికి సీఎం తీసుకొచ్చారు. ఆక్వా పరిశ్రమ ద్వారా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. మేత లభ్యతలో చిన్న అంతరాయం కూడా ఆక్వా రైతుల మనుగడ, ఎగుమతులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతోందన్నారు. ఈ ఏడాది జనవరి– ఏప్రిల్ మధ్య ఫిష్ మీల్ టన్ను రూ. 1.55 లక్షల నుంచి రూ. 2.40 లక్షలకు, చేప నూనె టన్ను రూ. 2.80 లక్షల నుంచి రూ. 4.40 లక్షలకు, సోయా లెసిథిన్ టన్నుకు రూ. 68, 000ల నుంచి రూ. 1.10 లక్షలకు చేరింది. మొత్తంగా టన్ను మేత రూ. 25 వేల వరకు పెరగడంతో రైతులపై భారం పడిందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మేత తయారీ ముడిసరకుల ధరల్ని స్థిరీకరించేలా చర్యలు తీసుకోవాలని 100 కోట్ల కార్పస్ ఫండ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసేందుకు వీలుగా నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. రాష్ట్రం నుంచి ఎగుమతయ్యే ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను తగ్గించేలా కేంద్రం సంప్రదింపులు జరపాలని చంద్రబాబు అభ్యర్థించారు. భారత్ నుంచి



ఎగుమతవుతున్న రొయ్యలపై 5.77శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీని అమెరికా విధించిందని వివరించారు. అమెరికా అధ్యక్షుడి రెసిప్రోకల్ టారిఫ్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే రొయ్యల్లో 80 శాతం ఏపీ నుంచే వెళ్తున్నాయని రెసిప్రోకల్ టారిఫ్ విధిస్తే రాష్ట్రంలోని 30 లక్షల మంది జీవనోపాధి దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు. ఎగుమతులను కాపాడేందుకు సీఫుడ్‌పై ప్రస్తుతం ఉన్న 30 శాతం కస్టమ్స్ సుంకాన్ని సున్నాకు తగ్గించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయంగా వివిధ ప్రత్యామ్నాయ మార్కెట్లకు ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు ఉన్న అవకాశాలను కేంద్రం గుర్తించాలని కోరారు. సిగరెట్లపై భారీగా పెరిగిన ఎక్సైజ్ సుంకం : వస్తు సేవల పన్ను అమల్లోకి వచ్చినప్పటి నుంచి పొగాకు ఉత్పత్తులను అత్యధిక పన్ను శ్లాబులో ఉంచడం రైతులపై నేరుగా ప్రభావం చూపిస్తోందని నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు వివరిం చారు. సిగరెట్లపై భారీగా పెరిగిన ఎక్సైజ్ సుంక ంపై జీఎస్టీని లెక్కించడం భారమైందని పరిశ్రమ వర్గాలు ఆందోళన చేస్తున్నాయన్నారు. కర్ణాటక, ఏపీలోని తయారీదారులు కొనుగోళ్లను తగ్గించుకోవడంతో వేలం పాటల్లో పాల్గొనేవారి సంఖ్య తగ్గిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో గత సీజన్‌తో పోలిస్తే ఈ ఏడాది వేలం ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతోందని వివరించారు. తయారీదారుల కొనుగోళ్లు తగ్గిస్తే రైతు కూలీలు, కార్మికులు, రవాణాదారులు, ఎంఎస్ఎంఈ రంగాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ సంవత్సరం 230 మిలియన్ కేజీల ఉత్పత్తికిగానూ కేవలం 34 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోళ్లు జరిగాయన్నారు. తక్షణం పొగాకు రైతులను ఆదుకునేలా నిర్ణయాలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. కేంద్రమం త్రి నిర్మలా సీతారామన్‌కు ఆహ్వానం : రాయ లసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్మెంట్ ప్లాన్‌కు కేంద్రం నుంచి పూర్తి సహకారం అవసరమని చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, తిరుపతి సహా ప్రకాశం, మార్కాపురం జిల్లాలు ఉద్యాన ఉత్పత్తిలో 55 శాతం వాటాను కలిగి ఉన్నాయని వివరించారు. 2030 నాటికి సాగు విస్తీర్ణాన్ని 14.41 లక్షల హెక్టార్లకు పెంచటంతో పాటు ఉద్యాన ఉత్పత్తులను 435 లక్షల మెట్రిక్ టన్నులకు చేరేలా చర్యలు చేపట్టామని తెలిపారు. 201 ఉద్యానవన క్లస్టర్లలో 14వేల 906 కోట్ల పెట్టుబడి ద్వారా 9 లక్షల మంది రైతులకు లబ్ధి కలుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయంలో ఆధునిక పరికరాల ద్వారా దిగుబడిలో 10 శాతం వృద్ధితో పాటు కోత అనంతర నష్టాలను 45 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను చేరుకోవాలన్నదే ఈ ప్రణాళిక లక్ష్యమని వివరించారు. ఆగస్టు 6 - 7 తేదీల్లో హార్టీకల్చర్ హబ్ పనులు ప్రారంభించనున్నామని ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. రాయలసీమ సమగ్ర ఉద్యానవన అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను ప్రతిపాదించామని సీఎం వివరించారు. రిలయన్స్ భాగస్వామ్యంతో ఐఎస్ఓను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆగస్టు 3న ఎంవోయూ కుదుర్చుకోనున్నామని ఇప్పటికే సంస్థ ఏర్పాటుకు అవసరైన భూమిని గుర్తించినట్టు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక సంస్థ ఏర్పాటులో కేంద్రాన్ని సీఎం కోరారు.

# గుంటూరు ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలి

**అమరావతి, జూలై 18 :** గుంటూరులో ఓ మహిళపై దాడికి పాల్పడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేశ్ సీరియస్ అయ్యారు. ఈ ఘటనను వారు తీవ్రంగా ఖండించారు. గుంటూరు ఘటనలో బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఘటనలు అంగీకారయోగ్యం కావని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. ఈ ఘటనలో నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న పార్టీ కార్యకర్తపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. రాజకీయ అనుబంధం పేరుతో ఎవరికీ రక్షణ ఉండబోదని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ



సమానమేనని తేల్చిచెప్పారు. భయం, పక్షపాతం లేకుండా చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ మహిళల గౌరవం, భద్రతకు తాము కట్టుబడి ఉంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలను అవమానిస్తే సహించేది లేదు: నారా లోకేశ్గుంటూరు ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. రాజకీయ పలుకుబడి ఎవరినీ కాపాడదని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న నాయకుడిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. పార్టీ పదవులన్నింటి నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. మహిళలను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు తమ ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలను అవమానించిన వారికి చట్టప్రకారం కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా సరే చట్టం ముందు సమానమేనని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## టీడీపీ కార్యకర్త దారుణ హత్య.. పరారీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు

**నెల్లూరు జిల్లా:** కావలి మండలం తాగేటివారిపాలెంలో టీడీపీ కార్యకర్త చాట్ల వాసు హత్య కలకలం రేపింది. ఇటీవల జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన వాసు, నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఘర్షణ సమయంలో నిందితులు వాసుపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులో వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ మందా మధును ప్రధాన నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. ఆయన వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నట్లు సమాచారం. మధుతో పాటు మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు రవిచంద్రను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. చికిత్స పొందుతూ చాట్ల వాసు మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి (జీజీహెచ్) తరలించారు. ఈ ఘటనతో తాగేటివారిపాలెంలో విషాద వాతావరణం నెలకొంది. కేసును రూరల్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.



## పెద్ద హీరోలు ఏపీలో షూటింగ్‌లు చేయాలి

**ఏలూరు:** ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే ప్రముఖ హీరోలు తమ సినిమాల షూటింగ్లను ఏపీలో నిర్వహించాలని సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ సూచించారు. పెద్ద హీరోలు సహా ప్రతి ఒక్క సినీ హీరో తమ సినిమాకు సంబంధించి కనీసం రెండు షెడ్యూళ్లు అయినా ఇక్కడ చేయాలన్నారు. దీని ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారని అంబికా కృష్ణ పేర్కొన్నారు. ఏపీలో షూటింగ్‌లు ఎక్కువగా జరిగితే లైట్ బాయ్స్, జూనియర్ ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు, రవాణా, హోటల్, క్యాటరింగ్ సహా తదితర రంగాలకు ఉపాధి లభిస్తుందని అంబికా కృష్ణ వివరించారు. ఈ దిశగా నటుడు నందమూరి బాలకృష్ణ ఇప్పటికే తొలి అడుగు వేశారని ఆయన చెప్పుకొచ్చారు. మిగిలిన స్టార్ హీరోలూ ఆంధ్రప్రదేశ్‌లో షూటింగ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో



సముద్ర తీరాలు, అడవులు, కొండ ప్రాంతాలు, నదీ తీరాలు వంటి సహజ వనరులకు ఎలాంటి కొరత లేదని, చిత్రీకరణకు అనువైన అనేక లొకేషన్లు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నంది అవార్డుల నిర్వహణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ చూపాలని అంబికా కృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సినిమాల్లో ఆంధ్ర ప్రాంత భాష, యాస క్రమంగా కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్కృతి, భాష, యాసలకు సినీ దర్శకులు, రచయితలు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో షూటింగ్‌లు పెరిగితే స్థానిక భాష, సంస్కృతికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

# పర్యావరణం, సహజ వనరుల సంరక్షణ బాధ్యత ప్రభుత్వాలదే


**విజయనగరం జిల్లా:** పర్యావరణం, సహజ వనరులు దేశ సంపదని వాటిని సంరక్షించాల్సిన ప్రాథమిక బాధ్యత ప్రభుత్వాల పైనే ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. గాలి, నీరు, అడవులు తదితర సహజ వనరులకు ప్రజల తరఫున ప్రభుత్వం కేవలం ట్రస్టీ (సంరక్షకుడు)గా మాత్రమే వ్యవహరిం చాలని న్యాయస్థానం సూచించింది. కాలుష్య రహిత గాలి, నీరు, పర్యావరణంలో జీవించడం అనేది రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ ప్రసాదించిన జీవించే హక్కులో అంతర్భాగమని ఈ సందర్భం గా గుర్తుచేసింది. కలెక్టర్ ఇచ్చిన అనుమతులు రద్దు: జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం విజయనగరం జిల్లా బొండపల్లి మండలం కొత్తపాలెం గ్రామంలోని కన్నంనాయుడు చెరువు నుంచి మట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకా లకు అనుమతిస్తూ 2022 ఏప్రిల్‌లో విజయనగరం జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను హైకోర్టు పూర్తిగా రద్దు చేసింది. సహజ వనరుల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మే 8న ప్రభుత్వం జారీ




చేసిన ప్రామాణిక నిర్వహణ విధానానికి (ఎస్ఓపీ) కట్టుబడి వ్యవహరించాలని గనులశాఖకు ఆదేశాలిచ్చింది. అంతేకాకుండా, ఈ ఎస్ఓపీ అమలు తీరుపై ఏడాదికోసారి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఇటీవల కీలక తీర్పు ఇచ్చారు. వెంటనే మేల్కొనకపోతే భావితరాలకు ప్రమాదం: కన్నంనాయుడు చెరువు నుంచి ఇష్టారాజ్యంగా మట్టి, ఇసుక తవ్వకాలకు కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ కొత్తపాలెం గ్రామానికి చెందిన బొడ్డు సత్యవతితో పాటు మరికొందరు స్థానిక రైతులు హైకోర్టులో పిల్/వ్యాజ్యం వేశారు. దాదాపు 2 వేల ఎకరాల ఆయకట్టు సాగునీటికి కేవలం ఈ చెరువే ఏకైక ఆధారమని వారు ధర్మాసనానికి వివరించారు. ఈ వ్యాజ్యంపై సుదీర్ఘ విచారణ జరిపిన న్యాయమూర్తి కలెక్టర్ ఇచ్చిన పాత ప్రొసీడింగ్స్ మైన్స్ అండ్ మినరల్ చట్ట నిబంధనలకు పూర్తిగా విరుద్ధమంటూ వాటిని కొట్టివేశారు. ఇప్పటికే మనం అనేక పర్యావరణ సవాళ్లను, వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా వెంటనే మేల్కొనకపోతే భావితరాలు ఊహించని తీవ్ర పరిణామాలు, సంక్షోభాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

# విక్రమ్-1 ప్రయోగం భారత్‌కు చరిత్రాత్మక మైలురాయి

**అమరావతి, జూలై 18 :** భారత అంతరిక్ష రంగంలో తొలిసారిగా ఓ ప్రైవేట్ ఏరోస్పేస్ రూపొందించిన రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. 'విక్రమ్-1' రాకెట్, 'మిషన్ ఆగమన్' పేరుతో శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రంలో ఈ ప్రయోగాన్ని చేపట్టారు. విక్రమ్-1 రాకెట్ ప్రయోగంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగాన్ని చరిత్రాత్మక ఘట్టంగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. భారతదేశం అంతరిక్ష రంగంలో మరో కీలక మైలురాయిని చేరుకుందని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన విక్రమ్-1 రాకెట్, అంతరిక్ష సాంకేతికత, ఆవిష్కరణల్లో ప్రపంచ అగ్రగామిగా నిలవాలనే భారతదేశ



లక్ష్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ చరిత్రాత్మక ప్రయోగం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికతకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా దేశంలో ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఇస్రో పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక నైపుణ్యం, యువతలోని వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహించడంలో ఇస్రో కీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. విక్రమ్-1 మిషన్ భారతీయ ప్రతిభ, శాస్త్రీయ సామర్థ్యం, ఆవిష్కరణల శక్తికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ధైర్యం, పట్టుదల, వినూత్న ఆలోచనలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే సందేశాన్ని ఈ ప్రయోగం ప్రతి యువ భారతీయుడికి అందిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించేందుకు కృషి చేసిన స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్ సంస్థల బృందాలకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విక్రమ్-1 మిషన్ విజయవంతంగా పూర్తై భారత అంతరిక్ష రంగానికి మరిన్ని విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. భారతదేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే ఈ విజయగాథ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచి, మరింత పెద్ద కలలు కనేందుకు యువతను ప్రేరేపించాలని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## హరిత కొండపల్లి నిర్మాణమే లక్ష్యం



**ఎన్టీఆర్ జిల్లా, జులై 18 :** తడి, పొడి చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో కొండపల్లి మున్సిపాలిటీలోని అత్యాధునిక చెత్త వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రాసెస్ చేయనుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. (శనివారం) ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు కీలక అడుగు పడిందని ఎమ్మెల్యే వసంత వెల్లడించారు. చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని తెలిపారు. పట్టణంలో దుర్వాసనలు, వ్యాధులు, భూ-వాయు కాలుష్యాన్ని ఈ ప్లాంట్ తగ్గించనుందని చెప్పుకొచ్చారు. కాలుష్య రహిత, పరిశుభ్రమైన, హరిత కొండపల్లి నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని తెలిపారు. చెత్తను విలువైన వనరుగా వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ మార్చనుందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

# ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం- వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించిన పోలీసులు

**దిల్లీ:** ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను దిల్లీ పోలీసులు శనివారం భారీ భద్రత మధ్య ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంతర్‌మంతర్ వద్ద గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జూలై 20న పార్లమెంట్‌కు చేపట్టనున్న ర్యాలీకి రెండు రోజుల ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. దిల్లీ హైకోర్టు ఆదేశాలు, వైద్య నిపుణుల సూచనల మేరకు వాంగ్‌చుక్‌కు అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు దిల్లీ పోలీసులు వెల్లడించారు. నిరాహార దీక్ష కొనసాగుతుండటంతో ఆయన ఆరోగ్య పరిస్థితి వేగంగా క్షీణిస్తోందని వైద్యులు నివేదించిన నేపథ్యంలో అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులు వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించే సమయంలో అక్కడ ఉన్న నిరసనకారులు పోలీసులను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కొద్దిసేపు స్వల్ప గందరగోళం నెలకొంది. అయితే పోలీసులు సంయమనంతో వ్యవహరిస్తూ ఆయనను సురక్షితంగా ఆసుపత్రికి తరలించారు. అనంతరం జంతర్‌మంతర్ వద్ద ఉన్న నిరసనకారులు శాంతియుతంగా ఆ ప్రాంతాన్ని



ఖాళీ చేయాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా కీలక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి అదనపు పోలీసు బలగాలను మోహరించారు. వాంగ్ చుక్‌కు ప్రతిపక్ష నేతల మద్దతు శుక్రవారం పలువురు ప్రతిపక్ష నాయకులు జంతర్‌మం తర్‌కు వెళ్లి వాంగ్‌చుక్‌ను కలిసి సంఘీభావం ప్రకటిం చారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) ఎంపీ సుప్రియా సూలే, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా, శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే తదితరులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంపై ప్రతిపక్ష విమర్శలు వాంగ్‌చుక్ దీక్ష విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరు పట్ల ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. శివసేన (యూబీటీ) నాయకుడు ఆదిత్య ఠాక్రే, సుదీర్ఘకాలంగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆయన డిమాండ్లను పట్టించుకోలేదని ఆరోపించారు. మరోవైపు ఏఐఎంఐఎం జాతీయ ప్రతినిధి వారిస్ పఠాన్, వాంగ్‌చుక్‌తో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఆయన ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నీట్ లీకేజీ వ్యవహారంపై నిరసన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా సోనమ్ వాంగ్‌చుక్ జూన్ 28న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయనతో పాటు నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల్లో 9 కిలోల బరువు గత 20 రోజులుగా కేవలం నీరు మాత్రమే తీసుకుంటూ దీక్ష కొనసాగిస్తున్న వాంగ్‌చుక్ దాదాపు 9 కిలోల బరువు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. శరీరంలో కొవ్వు, కండరాలు కరిగిపోవడంతో కీలక అవయవాల పనితీరుపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మాట్లాడలేని స్థితికి చేరుకున్న ఆయన, తన శరీర బరువులో దాదాపు 20 శాతం తగ్గిందని స్వయంగా వెల్లడించారు. హైకోర్టు జోక్యంతో ఆసుపత్రికి తరలింపు వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన దిల్లీ హైకోర్టు, ప్రతి పౌరుడి ప్రాణం విలువైనదేనని పేర్కొంటూ ఆయనకు ప్రతిరోజు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. అవసరమైతే తక్షణ వైద్య సహాయం అందించాలని కూడా స్పష్టం చేసింది. రాజకీయ నాయకులు, పౌరసంఘాలు దీక్ష విరమించాలని కోరినా, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. అయితే ఆరోగ్యం మరింత క్షీణించి ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందన్న వైద్యుల హెచ్చరికలు, హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పోలీసులు ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు.. 8 మంది మృతి



గుజరాత్: అహ్మదాబాద్‌లోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. రామోల్-గత్రాడ్ రోడ్డులోని కర్మాగారంలో ప్రమాదం జరిగి 8 మంది మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి తరలించిన సహాయక సిబ్బంది.. మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వస్త్రాల్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిబిరం వెనుకే ఆ ఫ్యాక్టరీ ఉంది. పేలుడు శబ్దం విన్న వెంటనే శిబిరంలోని సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితులను ఆస్పత్రులకు తరలించడంతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించారు. అనంతరం ఘటనాస్థలికి ఐదు అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు బాణసంచా కర్మాగారానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించారు. ఈ పేలుడుతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని వారు వెల్లడించారు. కాగా, పేలుడు ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో స్థానికంగా భయాందోళనలు రేకెత్తినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని వారు వెల్లడించారు.

# హోటల్ లిఫ్ట్‌లో చిక్కుకున్న శశి థరూర్



**తిరువనంతపురం:** కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేరళం రాజధాని తిరువనంతపురంలోని ఓ ప్రైవేట్ హోటల్ లిఫ్ట్‌లో కొంతసేపు చిక్కుకుపోయారు. లిఫ్ట్ అకస్మాత్తుగా ఆగిపోవడంతో ఆయనతో పాటు మరికొందరు అరగంట పాటు అందులోనే ఉండిపోయారు. సమాచారం అందుకున్న కేరళం ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేద. శశి థరూర్ తిరువనంతపురంలోని రోటరీ క్లబ్ ఆఫ్ త్రివేండ్రం ఈస్ట్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు శుక్రవారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌కు వెళ్లారు. ఆరో అంతస్తుకు వెళ్లేందుకు లిఫ్ట్ ఎక్కిన కొద్దిసేపటికే అది మధ్యలో నిలిచిపోయింది. ఆయనతో పాటు మొత్తం ఏడుగురు లిఫ్ట్‌లో చిక్కుకుపోయారు. హోటల్ సిబ్బంది మొదట లిఫ్ట్‌ను తెరవడానికి ప్రయత్నించినా సాధ్యపడలేదు.

# అనుమతి లేకుండా చికిత్స చేయొద్దన్న వాంగ్‌చుక్ భార్య

**దిల్లీ:** ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను దిల్లీ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో తన అనుమతి లేకుండా సోనమ్?కు ఎటువంటి వైద్య చికిత్స అందించకూడదని ఆయన భార్య గీతాంజలి జె. అంగ్మో శనివారం స్పష్టం చేశారు. తన అనుమతి లేకుండా చికిత్స ప్రారంభించి, ఏమైనా జరిగితే అందరినీ బాధ్యులను చేస్తానని అన్నారు. మరోవైపు 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తక్షణమే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ మాధ్యమంలో ఓ పోస్ట్ చేశారు."సోనమ్? వాంగ్?చుక్?ను చేర్చిన దిల్లీలోని సఫ్దర్జంగ్? ఆసుపత్రిలోనే నేను ఉన్నాను. నా నుంచి, ఆయన కుటుంబం, గత 20 రోజులుగా ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న వైద్యుల నుంచి అనుమతి తీసుకోకుండా, ఆయనకు నోటి ద్వారా లేదా సిరల ద్వారా ఏమీ ఇవ్వకూడదు" అని గీతాంజలి ఎక్స్? వేదికగా స్పష్టం చేశారు. అంతే కాకుండా శుక్రవారం సోనమ్ వాంగ్‌చుక్ బాగానే ఉన్నారని, ఇప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏముందని



గీతాంజలి పోలీసులను ప్రశ్నించారు. అభిజిత్ దీప్కే ఆమరణ నిరాహార దీక్ష'కాక్రోచ్ జనతా పార్టీ' (జజీపీ) వ్యవస్థాపకు డు అభిజిత్ దీప్కే సంచలన ప్రకటన చేశారు. సోనమ్ వాంగ్‌చుక్‌కు మద్దతుగా తానే తక్షణమే ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నట్లు ఎక్స్‌లో వెల్లడించారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనకారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారని, తనను తీవ్రంగా కొట్టి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. అయితే దిల్లీ పోలీసులు ఈ ఆరోపణలను ఖండించారు. వాంగ్‌చుక్ ఆరోగ్యం విషమించడంతో అత్యవసర వైద్య సంరక్షణ కోసం మాత్రమే ఆసుపత్రికి తరలించామని, చట్టబద్ధ విధుల్లో భాగంగానే చర్యలు తీసుకున్నా మని తెలిపారు. అలాగే జంతర్ మంతర్ వద్ద ఉన్న నిరసనకారులు ప్రశాంతంగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేశారు. తీవ్రంగా విమర్శించిన ఆమ్ ఆద్మీ పార్టీఇదిలా ఉండగా, సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించడాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా విమర్శించింది. నిరసనకారులపై బలప్రయోగం చేశారని ఆరోపిస్తూ, ఆయన ఆందోళనకు మద్దతు కొనసాగించాలని విద్యార్థులకు, విజ్ఞప్తి చేసింది. పేపర్ లీక్‌పై గళం విప్పుతున్న వారి గొంతు నొక్కేయ డానికి కేంద్రం ప్రయత్నిస్తోం దని ఆప్ నాయకుడు మనీశ్ సిసోడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. "అయితే పేపర్ లీక్‌కు ప్రధాని మోదీ ఇచ్చే పరిష్కారం ఇదేనా. ఈ విషయంలో గళం విప్పినందురకు గూండాలతో కొట్టించి, ఇకపై గొంతు విప్పకండి" అని పేర్కొన్నారు. 21 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌ను, ఆయన డిమాండ్లను పట్టించుకోకుండా బలవంతంగా ఆసుపత్రికి తరలించారని రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. కెమెరాలకు కనిపించకుండా తెల్లటి దుస్తులుపోలీసు చర్యల ద్వారా ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నాలు సఫలం కావని సంజయ్? అన్నారు. సోనమ్?ను తరలించే సమయంలో కెమెరాలకు కనిపించకుండా అడ్డుకోవడానికి, సాధారణ దుస్తుల్లో ఉన్న పోలీసు సిబ్బంది నిరసన ప్రదేశంలోకి ప్రవేశించి తెల్లటి దుప్పట్లను పట్టుకున్నారని ఆప్ దిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. వాంగ్‌చుక్, ఇతర నిరసనకారులపై ఎవరైనా చేయి చేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తే, అవి వీడియోలో రికార్డ్ కాకుండా నిరోధించడానికే ఇలా చేశారని ఆయన పేర్కొన్నారు. నిరంకుశ ధోరణులున్న ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలకు భయపడతాయని, ప్రజా నిరసనలను అణచివేసే ప్రయత్నాలు చివరికి ప్రతికూల ఫలితాలనిస్తాయని ఆప్ ఎమ్మెల్యే సంజీవ్ ఝా ఆరోపించారు. ఇలాంటి ఉద్యమాలను బలప్రయోగంతో లేదా బెదిరింపులతో అంతం చేయలేమని ఆయన అన్నారు.


# మన విద్యా విధానాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలి

**దిల్లీ::** దేశంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు అనేక కుటుంబాలను తీవ్ర విషా దంలోకి నెట్టాయని, విద్యార్థులకు భద్రత, తల్లి దండ్రులకు న్యాయం జరిగేలా పరీక్షల వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. నీట్ పేపర్ లీక్ వివా దం అనంతరం బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థిని రియా తండ్రి రాజేశ్‌తో డెహ్రాదూన్‌లో జరిగిన భేటీ తనను తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు. ఈ ఘటన ఒక్క కుటుంబానిదే కాదని, దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలు ఇలాంటి బాధను అనుభవిస్తున్నాయని ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో పేర్కొన్నారు. "రియా తండ్రి రాజేశ్ తన కుమార్తెను కోల్పోయిన బాధతో ఎంతగా కుంగిపోయారంటే, ఆయన్ను చూసిన ప్రతి ఒక్కరి కళ్లలోనూ కన్నీళ్లు వచ్చాయి. ఇది కేవలం ఒక కుటుంబం విషాదం కాదు. ప్రశ్నాపత్రాల లీకేజీ ఎన్నో కుటుంబాల నుంచి వారి పిల్లలను దూరం చేసింది. ప్రతి పేరు వెనుక ఒక తల్లి, ఒక తండ్రి ఉంటారు. వారికి ఇప్పుడు రేపటి రోజు లేకుండా పోయింది. ఈ పరిస్థితి మారాలంటే పరీక్షల వ్యవస్థను మొదటి నుంచి పునర్నిర్మించాలి. విద్యార్థులు ఒత్తిడిని




కాదు, భద్రతను అనుభవించాలి. తల్లిదండ్రుల త్యాగానికి ప్రతిఫలంగా కన్నీళ్లు కాదు, విజయమే దక్కాలి"- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీరియా తండ్రి విజ్ఞప్తిశుక్రవారం డెహ్రాదూన్‌లో నిర్వహించిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో రాహుల్ గాంధీ విద్యార్థిని రియా తండ్రి రాజేశ్‌ను కలిసి మాట్లాడారు. బన్నూ పాఠశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో తన కుమార్తె మరణాన్ని గుర్తుచేసుకుంటూ రాజేశ్ భావోద్వేగానికి గురయ్యారు. "మే 3న నా కుమార్తె పరీక్ష రాసి చాలా సంతోషంగా ఇంటికి వచ్చింది. పరీక్ష బాగా జరిగిందని చెప్పింది. కొద్దిసేపటికే ప్రశ్నాపత్రం లీక్ అయిందనే వార్తను తన మొబైల్‌లో చూపించింది. మొదట నేను ఆ వార్తను నమ్మలేదు. కానీ ప్రశ్నాపత్రం నిజంగానే లీక్ అయిందని ఆమె చెప్పింది" అని రాజేశ్ వివరించారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయం మరో విద్యార్థికి జరగకూడదని, ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తి దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా చూడాలని రాహుల్ గాంధీని కోరారు. "నా కుమార్తె లేకుండా నేను జీవించలేను. కానీ మరే తల్లిదండ్రి కూడా నా పరిస్థితిని ఎదుర్కోకూడదు" అంటూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. 7.5 కోట్ల మంది యువత నష్టపోయారుదేశంలో పరీక్షల నిర్వహణలో చోటుచేసుకుంటున్న అవకతవకలు, పేపర్ లీక్‌లు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ జూన్ 17న రాజస్థాన్‌లోని కోటా నుంచి 'ఛాత్రోన్ కీ గూంజ్' ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీ వివిధ రాష్ట్రాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. డెహ్రాదూన్ సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, గత పదేళ్లలో ప్రశ్నాపత్రాల లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది యువత నష్టపోయారని ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 'టెలిగ్రామ్, సిగ్నల్‌లో పేపర్లు దొరుకుతున్నాయి'దేశంలో పరీక్షా పత్రాల లీకేజీకి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మీ దగ్గర డబ్బు ఉంటే పరీక్షా పత్రాలు ఇంటర్నెట్‌లో, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో సులభంగా లభిస్తున్నాయి. ఇది భారత విద్యా వ్యవస్థ దుస్థితికి నిదర్శనం" అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 152 ప్రశ్నాపత్రాల లీక్ ఘటనలు జరిగినప్పటికీ, వాటికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. దీనివల్ల యువతలో నమ్మకం దెబ్బతింటోందని, కష్టపడి చదివే విద్యార్థులకు ఇది తీవ్రమైన అన్యాయమని పేర్కొన్నారు. పరీక్షల్లో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అని రాహుల్ గాంధీ అన్నారు. సంబంధించిన ఒక కీలకమైన సమస్య. ఇది మీకు, మీ తల్లిదండ్రులకు అవమానం. ఇది మీ కఠోర శ్రమకు, అంకితభావానికి అవమానం" అని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు.

# అనుమానిత ఉగ్రవాదుల కేసులో ఏటీఎస్ సంచలన విషయాలు వెల్లడి.



**అహ్మదాబాద్:** గుజరాత్‌లో (శుక్రవారం) జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసిన విషయం తెలిసి ందే. ఈ కేసులో ఏటీఎస్ తాజాగా సంచలన విషయాలను వెల్లడించింది. దేశంలో భారీ దాడులకు నిందితులు పథకం రచించినట్లు తెలుపుతూ.. కేసు దర్యాప్తునకు సంబంధించిన పలు కీలక విషయాలను వెల్లడించింది. అరెస్ట యిన నిందితుల్లో ఇద్దరు జమ్మూకశ్మీర్‌కు వెళ్లి శిక్షణ తీసుకున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలి పారు. ఏకే-47 అసాల్ట్ రైఫిల్ వినియోగం, పేలుడు పదార్థాలు, విషవాయువుల తయారీ సహా మొత్తం 40 రకాల ఉగ్ర నైపుణ్యాల్లో శిక్షణ తీసుకున్నట్లు వెల్లడించారు. వీటిల్లో ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన బాంబుల తయారీతో పాటు, సాధారణ సేంద్రియ పదార్థాలను ఉపయోగించి ప్రాణాంతక కార్బన్ మోనాక్సైడ్ వాయువును తయారు చేసే విధానాలనూ వీరు నేర్చుకున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న అబ్దుల్లా అనే హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ ఉగ్ర మాడ్యూల్ కార్యకలాపాలు సాగినట్లు గుర్తించామన్నారు. స్థానికంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు నిందితులు వడోదరకు వెళ్లి ఓ కశ్మీరీ యువకుడిని సంప్రదించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ ఉగ్రకార్యకలాపాలకు అవసరమైన లాజిస్టిక్ ఏర్పాట్లలో భాగంగానే ఈ సమావేశం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. మరోవైపు, ఈ ఉగ్ర ముఠా ఇప్పటికే ఎనిమిది వేర్వేరు ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షల అనంతరం సోడియం ఫాస్ఫేట్, వైర్లు తదితర కీలక సామగ్రిని చెత్తకుండీల్లో పడేసినట్లు గుర్తించామన్నారు. ఫోరెన్సిక్ బృందాలు వాటిని స్వాధీనం చేసుకుని శాస్త్రీయ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# 81 అడుగుల రాముడి విగ్రహ నిర్మాణం.


**ఢాకా:** బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో హిందూ మైనార్టీలు భారీ నిరసనప్రదర్శన చేపట్టారు. హరిదాస్ చంద్ర తరణి దాస్‌ను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఢాకాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ వద్ద ఇవాళ ఈ ఆందోళన జరిగింది. గైబందా జిల్లాలో 81 అడుగుల రాముడి విగ్రహాన్ని నిర్మించేందుకు హరిదాస్ చంద్ర పూనుకున్నారు. అయితే ఆయనపై బంగ్లా సర్కారు మనీ ల్యాండరింగ్ అభియోగాలు నమోదు చేసి అరెస్టు చేసింది. రాముడి విగ్రహ నిర్మాణాన్ని ఆపేందుకే




బంగ్లాదేశ్ సర్కారు హరిదాస్‌ను అరెస్టు చేసినట్లు హిందూ-బౌద్ధ-క్రైస్తవ ఐక్యతా సంఘం ఆరోపించింది. మైనార్టీలను టార్గెట్ చేసి వేధిస్తున్నారని, దాస్‌ను తక్షణమే రిలీజ్ చేయాలని మైనార్టీలు డిమాండ్ చేశారు. పలాస్‌బారిలో రామచంద్రుడి విగ్రహన్ని దాస్ నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ అక్రమ రీతిలో తరణిదాస్‌ను అరెస్టు చేసినట్లు మనీంద్ర కుమార్ నాథ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో గత రెండేళ్ల నుంచి మూడు వేల దాడి ఘటనలు జరిగాయని, దీంట్లో 66 మంది మర్డర్ అయ్యారని, అనేక ఆలయాలను ధ్వంసం చేశారని తెలిపారు. సుమారు 10 కోట్ల మేరకు అక్రమలావాదేవీలు నిర్వహించినట్లు హరిదాస్‌పై కేసు ఉన్నది. 2010లో ఆయన ఇండియాకు వెళ్లారని, 2019లో ముస్లింగా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# 'సోనమ్ వాంగ్‌చుక్‌పై పోలీసుల చర్య ప్రజాస్వామ్యానికే మచ్చ'

**దిల్లీ:** దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సాగుతున్న శాంతియుత నిరసనలపై దిల్లీ పోలీస్ చర్యను విపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ విషయంలో మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఈ ఘటన ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై మరో నల్లమచ్చగా నిలిచిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు."ఈ నియంతృత్వ ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టలేదు. గంగానది సంరక్షణ కోసం కోసం 111 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన ప్రొఫెసర్ జి.డి. అగర్వాల్ అయినా, హరియాణాకు చెందిన ఒలింపిక్ రెజ్లర్ అయినా, మనకు అన్నం పెట్టే రైతులు, దళితులు, ఆదివాసీలు, పేపర్ లీక్ వ్యవహారంలో బలైపోయిన పిల్లలు ఇలా ఎవరినీ




వదలలేదు. వారి దృష్టిలో, గొంతు ఎత్తే ప్రతి ఒక్కరూ దేశద్రోహి లేదా పరాన్నజీవి. కోటా, డెహ్రాదూన్ నుంచి విద్యార్థుల గళం అనే పిలుపు మొదలైంది. అది కచ్చితంగా దిల్లీ గడపను తాకుతుంది.'- మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు'శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉంది'మరోవైపు, శాంతియుత నిరసనలను ప్రజాస్వామ్య హక్కుగా చూడకుండా, అణచివేయాల్సిన శాంతిభద్రతల సమస్యగా ప్రభుత్వం భావిస్తోందని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా ఆరోపించారు. 'ప్రతి పౌరుడికి తమ గళాన్ని వినిపించే, శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును మన రాజ్యాంగం కల్పిస్తోంది. కానీ నేడు, కేంద్ర హోం శాఖ వైఖరిని గమనిస్తుంటే, ఆ సంస్థ సరిగ్గా ఈ రాజ్యాంగ హక్కునే లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. దిల్లీ పోలీసులు నేరుగా హోం శాఖకు నివేదిస్తారు. పైగా, ఇదివరకే ఆ శాఖ దిల్లీకి కొత్త పోలీస్ కమిషనర్‌ను నియమించింది. అయితే, ఆ అమానుష చర్యే కమిషనర్ మొదటి సందేశం అయితే, రాజ్యాంగపరమైన బాధ్యత కంటే అధికారానికే ఆయన ఎక్కువ విధేయత చూపిస్తున్నారని అది స్పష్టం చేస్తోంది' అని పవన్ ఖేడా అన్నారు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని గానీ ఏమాత్రం గౌరవించడం లేదని పవన్? ఖేడా ఆరోపించారు. మహిళా రెజ్లర్లను వీధుల్లో ఈడ్చుకుంటూ వెళ్లడం, లేదా మాజీ సైనికుల పట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి ఘటనలు వాస్తవాలను పదేపదే నిరూపిస్తున్నాయని చెప్పారు. వాంగ్?చుక్? ఘటన దాని మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టిందన్నారు.

# సంపాదకీయం

## కాళేశ్వరం...ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !



దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం  కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరిం చాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్దరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷–రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం  కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది. ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకు పోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమీషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు  రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.

# తుంగభద్ర పరివాహక రాష్ట్రాలతో భేటీ

**27 హైదవర్ కమిటీ తొలి సమావేశం**

**నీటి సమస్యలపై చర్చించనున్న కమిటీ**




**అమరావతి,జూలై18:** తుంగభద్ర పరీవాహక ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం కోసం కేంద్రం ప్రభుత్వం నియమించిన హైపవర్ కమిటీ తొలిసారిగా ఈనెల 27న ఢిల్లీలో కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశం కానుంది. సీడబ్ల్యూసీ సభ్యుడుయోగేష్ పైథంకర్ అధ్యక్షతన ఏపీ ఈఎన్‌సీ కె.నరసింహమూర్తి, కర్ణాటక జలవనరుల శాఖ కార్యదర్శి బీఎస్ శివశంకర్, తెలంగాణ ఈఎన్‌సీ ఓవీ రమేష్ బాబు, సీడబ్ల్యూసీ సీఈలు అభిషేక్ బెనర్జీ, సంజయ్ గంగ్వార్, శరబ్‌జీత్‌సింగ్ భక్షీ, ఓంప్రకాష్ గుప్తా సభ్యులుగా ఉన్న ఈ కమిటీకి తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఆస్మా ఖాతూన్ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. గత నెల 25న తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్లు ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తోపాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్ హాజరై ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర జలాల వినియోగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు లోబడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇచ్చేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తామని కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు. ఆ మేరకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈనెల 11న కేంద్ర జల్ శక్తి శాఖ జాయింట్ కమిషనర్ సంజయ్‌కుమార్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు అంశాలపై అధ్యయనం చేసి ఆర్నెల్లలోగా నివేదిక ఇవ్వాలని ఆ కమిటీని నిర్దేశిరచారు.

తుంగభద్ర హైపవర్ కమిటీ అధ్యయనం చేసే అంశాలివీ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద చారిత్రక వినివియోగం, నీటి అవసరాలు, నిర్వహణలో ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం చేస్తారు. తుంగభద్ర డ్యాంలో ఏ మేరకు పూడిక చేరింది..? దాని వల్ల నీటి నిల్వ సామర్థ్యం ఎంత తవిగ్గింది..? సాగు, తాగునీటి అవసరాలు, జలవిద్యుదుత్పత్తిపై ఏ మేరకు ప్రభావం పడుతోంది..? డ్యామ్ భద్రత, వరద నియంత్రణ చర్యలపై సూచనలు చేస్తారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడిక తీతకు సంబంధించి సాంకేతిక, ఆర్థిక అంశాలను పరిశీలించి లాభదాయక మార్గాలను సూచించడం. ఇకపై రిజర్వాయర్‌లో పూడిక చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు.?ఆర్డీఎస్‌కు నీటి లభ్యవిత భరోసా కల్పింవిచేందుకు తుంగభద్ర డ్యావిమ్ దిగువన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాల్సిన అవసరం తోపాటు ట్రిబ్యునల్ అవార్డులు, ఒప్పంవిదాలు, న్యాయపరమైన ఆమోదంపై అధ్యయనం వంటివి పరిశీలిస్తారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడికతీత వల్ల ప్రయోజనం ఉంటుందా? సమాంతరంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించడం వల్ల మేలు జరుగుతుందా? లాంటి అంశాలపై సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల పరిశీలన. అంతర్రాష్ట్ర అంశాలు, సామాజిక, పర్యావరణ, న్యాయపరమైన చిక్కులపై అధ్యయనం. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పులకు లోబడి రాష్ట్రాలకు వాటా మేరకు నీరు అందే అవకాశంపై పరిశీలన. అవసరమైతే సబ్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రత్యేక ఆహ్వానితులను నియమించుకునేందుకు హైపర్ కమిటీకి అధికారాలు అప్పగించారు.

# కూటమి దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోయింది

**• అనకాపల్లి జిల్లాలో పంచభూతాల దోపిడీ • మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపణలు**

**అనకాపల్లి,జూలై18:** కూటమి పాలనలో దోపిడీకి హద్దు లేకుండాపోతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. అనకాపల్లి జిల్లాల్లో పంచ భూతాలను ఎంపీ సీఎం రమేష్ దోచుకుంటున్నారని అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహా పాపానికి కూటమి నేతలు ఒడిగట్టారు అంటూ మండిపడ్డారు. అనకాపల్లి జిల్లాలోని ఎలమంచిలిలో పంచదారల కొండపై అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. వారి రిలే దీక్షలకు వైఎస్సార్‌సీపీ నేతలు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ క్రమంలో రిలే నిరాహార దీక్షను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..'ఎంపీ సీఎం రమేష్ దోపీడీ పీక్ స్టేజ్‌కు చేరుకుంది. కొండలను పిండి చేస్తున్నారు. వందల లారీలతో గ్రావెల్ తరలిస్తున్నారు. పవిత్రమైన పంచదార్ల కొండను మింగేస్తున్నారు. మహా పాపానికి కూటమి నేతలు ఒడిగట్టారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్ ఏమైపోయారు?. 1200 ఏళ్ల చరిత్ర కలిగిన పంచదార కొండను ధ్వంసం చేస్తున్నారు. ఈ పాపానికి పవన్ కళ్యాణ్ ఏం ప్రాయశ్చిత్తం చేస్తారు?' అని ప్రశ్నించారు. కురసాల కన్నబాబు మాట్లాడుతూ..' దొంగలు దొంగలు ఉళ్లు పంచుకున్నట్లు దోపిడీకి కూటమి నేతలు పాల్పడుతున్నారు. కొండలను మాయం చేస్తున్నారు. పర్యావరణానికి విఘాతం కల్పిస్తున్నారు. కడప నుంచి సీఎం రమేష్ ప్రజా సేవకు వచ్చారు అనుకున్నాం. వారి కంపెనీల పేరు మీద పర్మిట్లతో కొండలను మింగేస్తున్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే నాయకులు తెల్లవారితే ఉమా ధర్మ లింగేశ్వర స్వామి దేవాలయానికి గుండు కొడుతున్నారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని  వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్తాం. ఈ నెల 21వ తేదీన చలో పంచదార్ల కార్యక్రమం నిర్వహిస్తాం. 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పంచదార్ల కొండలను నో మైనింగ్ జోన్ గా ప్రకటించాలి. మైనింగ్ లీజులు సోమవారం లోపు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి దాడి శెట్టి రాజా మాట్లాడుతూ..'మహా పవిత్రమైనవి పంచదార్ల కొండలు. ఈ కొండ గురించి మహా భారతంలో ప్రస్తావన ఉంది. చోళుల కాలంలో ఉమా ధర్మ లింగేశ్వర స్వామి  దేవాలయాన్ని నిర్మించారు. పంచదార్ల కొండపై జరుగుతున్న అక్రమ మైనింగ్ సనాతన వాదులకు కనిపించలేదా?. సంపద సృష్టి పేరుతో వారసత్వ సంపదను దోచుకుంటున్నారు. ఎక్కడ నుంచో వచ్చి ఉత్తరాంధ్ర సంపాదనను దోచుకుంటున్నారు అని మండిపడ్డారు. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ.. 'పంచదార్ల కొండపై కూటమి అనకొండలు పడ్డాయి. కొండలను ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ గద్దల్లా దోచుకుంటున్నారు. అక్రమ మైనింగ్ పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. 30 కిలో మీటర్ల పరిధిలో పంచదార్ల కొండలు విస్తరించి ఉన్నాయి.


# రవాణాశాఖ నిబంధలను కఠినతరం

**• నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై నజర్ • తనిఖీలు ముమ్మరం చేయనున్న అధికారులు**



**హైదరాబాద్,జూలై18:** రాష్ట్రవ్యాప్తంగా రవాణా నిబంధనలను కఠినతరం చేశారు. ఉల్లంఘించే వాహనాలపై ఉక్కుపాదం మోపాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించడంతో అధికారులు తగు చర్యలకు దిగుతున్నారు. ముఖ్యంగా స్కూల్ బస్సులతో పాటు, అధికా లోడ్‌తో వెళ్లే వాహనాలపై దృష్టి సారించారు. రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓవర్‌లోడింగ్ వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే వెంటనే సీజ్ చేయాలని రవాణా అధికారులు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గతంలో చెక్‌పోస్టులను రద్దు చేసిన సమయంలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అందువల్ల ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటూ తనిఖీల వేగాన్ని పెంచనున్నారు. జూన్ 8 నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా రంగంలోకి దించిన మొబైల్ స్క్వాడ్‌ల పనితీరును ఇటీవలే మంత్రి పొన్నం సమీక్షించారు. త్రైమాసిక పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్న వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని.. స్లీపర్ బస్సుల్లో జరిగే నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించకుండా, గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# అన్నవరం కళ్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!





తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఆషాఢంలో గోరింటాకు - అరచేతిలో వర్ణమే కాదు - ఆరోగ్య ప్రయోజనాలెన్నో!



వేసవి తాపంతో అలసిపోయిన నేలమ్మ, తొలి వాన చినుకుల్ని ఆస్వాదిస్తూ పులకించిపోయే కాలం ఆషాఢం. ఈ మాసంలో కేవలం వాతావరణంలోనే కాదు, మన శరీరంలో కూడా ప్రకృతికి అనుగుణంగా ఎన్నో మార్పులు వస్తాయి. అయితే, ఆషాఢ మాసంలో కొన్ని ఆచారాలను తప్పనిసరిగా పాటించాలని పెద్దలు చెబుతుంటారు. దీని వెనక మతపరమైన కారణాల కంటే, ఆరోగ్యకరమైన జీవనశైలికి సంబంధించిన శాస్త్రీయ దృక్పథమే ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే, ఆషాఢం రాగానే అతివల చేతులన్నీ ఎర్రటి రంగుతో కళకళలాడుతూ ఉంటాయి. ఈ క్రమంలో మన ఆచారాల వెనక అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

అలంకరణతో ఆనందం : ఎర్రగా పండే గోరింటాకు అంటే అమ్మాయిలకు ఎంత ఇష్టమో! సౌందర్య సాధనమైన దీన్ని మహిళలకు ప్రకృతి ప్రసాదించిన వరం అని చెబుతుంటారు. అతివల చేతికి అందంగా, ఆత్మీయ నేస్తంగా దీన్ని భావిస్తారు. ఇంట్లో ఏ పేరంటం జరిగినా, పండగ వచ్చినా మహిళలందరి చేతులకూ ఎరుపు వర్ణమే దర్శనమిస్తుంది. అయితే, కాలం మారినా సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన గోరింటాకుపై ఉన్న మమకారం, అనుబంధం మాత్రం అలాగే ఉంది. ప్రస్తుతం ఆషాఢమాసం రావడంతో అతివలు గోరింటాకు పెట్టుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ప్రత్యేకంగా సహజసిద్ధ గోరింటాకు పెట్టుకోవడానికి ఇష్టపడతారు.

బద్ధకాన్ని తగ్గించుకోవాలంటున్నారా? - ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న ఎక్స్?పర్ట్స్?!

ప్రయోజనాలెన్నో : గోరింటాకు పెట్టుకునే ఆచారం వెనక, బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయని పెద్దలు చెబుతుంటారు. ఆషాఢమాసంలో వర్షాలు ఎక్కువగా పడటం వల్ల వాతావరణంలో తేమ శాతం పెరుగుతుంది. దీనివల్ల శరీరంలో దోషం ప్రకోపించి, కీళ్ల నొప్పులు రావడం, స్కిన్? ఇన్ఫెక్షన్లు, గోళ్లలో ఫంగల్? సమస్యలు లాంటివి రావడం సర్వసాధారణం. ముఖ్యంగా, శరీరంలోని వేడి తగ్గిపోతుందట. అంతేకాదు, వర్షాకాలంలో మనసు కూడా కాస్త స్తబ్ధంగా మారుతుందంటున్నారు నిపుణులు. ఇలాంటప్పుడు చేతికి గోరింటాకు పెట్టుకోమని సూచిస్తున్నారు. గోరింటాకు వాతాన్ని తగ్గిస్తుందని ప్రముఖ ఆయుర్వేద నిపుణురాలు డా. గాయత్రీ దేవి చెబుతున్నారు. చేతులు, కాళ్లల్లో నరాల చివర్లు ఉంటాయట. మెహందీ ఆకుల్నీ నూరుకుని పెట్టుకోవడం వల్ల నరాలకు సాంత్వన చేకూరుతుందని అంటున్నారు. మనసుకీ ఉల్లాసంగా ఉంటుందని పేర్కొంటున్నారు. గోళ్లకు వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకుంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది నేడు మార్కెట్లో విరివిగా దొరుకుతున్న రసాయనాల కోన్?లు పెట్టుకుంటారు. అయితే,

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?



: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

**దక్షిణ కాశీ ఈ క్షేత్రం**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్టించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

**మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం**

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

'కోన' కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి 'కోన' ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

**పూజోత్సవాలు**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

పరమ పవిత్రం కోనేటి స్నానం

కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**కోటి జన్మల పుణ్యఫలం**

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# పని మీద నుంచి దృష్టి మళ్లుతోందా?



ఎక్కడో ఉండి ఏదో ఆలోచిస్తాం. రకరకాల వ్యాపకాల్లో మునిగిపోయి అన్యమనస్కంగా ఉంటాం. ఫోన్?కు వచ్చే నోటిఫికేషన్లపై శ్రద్ధ పెట్టి చేస్తున్న పనిపై ఏకాగ్రత నిలపలేకపోతున్నాం. దృష్టిని ఆకర్షించే ఈ ఫీచర్లు మనలో ఒత్తిడిని పెంచి, ఉత్పాదకతను తగ్గిస్తాయని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో మన ఏకాగ్రతను తిరిగి పొందడానికి మార్గాలున్నాయంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

మనిషి మెదడులోని కొన్ని ప్రాంతాల నెట్?వర్క్ మన శ్రద్ధను నియంత్రిస్తుందట. దీనివల్ల మనం సంబంధిత సమాచారంపై దృష్టి పెట్టి, మిగతా వాటిని నియంత్రిస్తామని నిపుణులు చెబుతున్నారు. మన లక్ష్యాలు ఏంటి? చుట్టూ ఉన్న ప్రపంచంలో ఏం జరుగుతోంది? అనే వాటి మధ్య సమతుల్యతే మన దృష్టిని మళ్లిస్తుందని చెబుతున్నారు. దీని అర్థం.. ఆకస్మిక లేదా అత్యవసర సంఘటనలు మన దృష్టిని ఆకర్షించి అప్పటికే చేయాలనుకుంటున్న పనిసాంకేతికతతో ఏం చేటు?: సోషల్ మీడియాలో పోస్టులు, లైక్?లు లాంటివి పని సమయంలో ఏకాగ్రతకు అంతరాయం కలిగిస్తుంటాయంటున్నారు నిపుణులు. ఇవి మన ప్రాథమిక దృష్టిని నేరుగా దెబ్బతీయవట. కానీ, పనుల మధ్య తరచుగా మారేలా చేస్తూ ఏకాగ్రతను చెడగొడతాయని చెబుతున్నారు. అయితే, మల్టీ టాస్కింగ్?పై అపోహ ఏమిటంటే.. మనం ఒకేసారి రెండు కష్టమైన పనులను చేయగలమని అర్థం. అయితే, మన శ్రద్ధకు పరిమితమైన సామర్థ్యం ఉంటుందట. అంటే, మన చుట్టూ జరుగుతున్న ప్రతిదాన్నీ మనం ఏక కాలంలో గ్రహించలేమని వివరిస్తున్నారు. మల్టీటాస్కింగ్ అంటే వాస్తవానికి ఒకేసారి చేయడం కాదు, రెండు పనుల మధ్య వేగంగా మారడం (టాస్క్ స్విచింగ్) మాత్రమే. ఈ క్రమంలో ఓ పని ఎంత సుపరిచితమైనా టాస్క్ స్విచింగ్? అనేది మనం ఒకటి లేదా రెండు పనులను చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని పరిశోధనలు చెబుతున్నారు. కొన్ని చిన్న జీవన శైలి మార్పులు చేసుకోవడం ద్వారా మన ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!ఆ పరధ్యానాల్ని పరిమితం చేయండి : ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వచ్చే పరధ్యానాల్ని ఫోన్?లో 'ఫోకస్' మోడ్?లను సెటప్ చేయడం ద్వారా పరిమితం చేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, పని లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు.. మనకు వచ్చే నోటిఫికేషన్?ల సంఖ్యను పరిమితం చేస్తే పరధ్యానాలు వాటంతటఅవే ఫిల్టర్ అవుతాయంటున్నారు. యాప్?ల నుంచి వచ్చే అన్ని నోటిఫికేషన్?లను ఆఫ్ చేసి, వాటిని తనిఖీ చేయడానికి నిర్దిష్ట సమయాలను షెడ్యూల్ చేసుకోవాలని సూచిస్తున్నారు

భోజనానికి 10 నిమిషాల ముందు మిమ్మల్ని మీరు జవాబుదారీగా ఉంచుకోవడానికి టైమర్?లను సెట్ చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. మీ స్క్రీన్ సమయాన్ని ట్రాక్ చేసే యాప్?లు సహాయపడొచ్చని తెలియజేస్తున్నారు. మొబైల్ గేమ్?లకు దూరంగా ఉండటం మేలటకార్యకలాపాల్ని ఎంచుకోండి :పనుల మధ్య నిరంతరం మారడం మన ఏకాగ్రతను బలహీనపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని అధిగమించడానికి నిరంతర శ్రద్ధ అవసరమయ్యే కార్యకలాపాలకు ప్రాధాన్యం సూచిస్తున్నారు.సంగీతం వాయించడం, ఆటల పోటీలు వంటి లీనమయ్యే కార్యకలాపాలను వారానికి కొన్ని సార్లు చేస్తే మెరుగుపడుతుందంటున్నారుఆరోగ్యకరమైన జీవనశైలిలోని అనేక అంశాలు, నిద్ర, వ్యాయామంతో

డిజిటల్?కు దూరంగా :నిద్రపోయే ముందు మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా, వాటిని బెడ్?రూమ్?కి దూరంగా ఉంచే వ్యక్తులు బాగా నిద్రపోతారని, కదా అని వెంటనే డిజిటల్ పరికరాన్ని తీసుకోవద్దంటున్నారు నిపుణులు.

మనస్సును స్వేచ్ఛగా సంచరించనివ్వడానికి క్రమం తప్పకుండా విరామం తీసుకోవడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, విభిన్న భావనలు, అనుభవాల మధ్య కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా సృజనాత్మకత పెరుగుతుందంటున్నారు.

చీఒజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కల్తీ కల్లుకు ఎక్సైజ్ సిఐ కాపలా..

- మార్కెట్ యార్డులో కల్తీ కల్లు దందా..
- వ్యాపారులతో ఎక్సైజ్ శాఖ దోస్తీ..
- మామూళ్ల మత్తులో సీఐ..
- ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా..
- సీఐ పని తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం





**పరిగి జులై 19 :** కల్తీ కల్లు తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే అధికారులకు పట్టదా? ప్రజల ప్రాణాలంటే మీకు అంత చులకనా?" అంటూ పరిగి పట్టణ కౌన్సిలర్లు మీదిగడ్డ శ్రీనివాస్ (15వ వార్డు), నరేష్ యాదవ్ (18వ వార్డు) ఎక్సైజ్ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. పరిగి మార్కెట్ యార్డులో యథేచ్ఛగా సాగుతున్న కల్తీ కల్లు విక్రయాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు తీవ్ర హాని కలిగిస్తున్న కల్తీ కల్లు విక్రయాలను జిల్లా ఉన్నతాధి కారులు తక్షణమే జోక్యం చేసుకుని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లాభాల కోసం వ్యాపారులు కెమికల్స్ కలుపుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దీనివల్ల ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ సీఐ..**

మార్కెట్ యార్డులో బహిరంగంగా కల్తీ కల్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్నా, ఎక్సైజ్ సీఐ పట్టించు కోకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందని కౌన్సిలర్లు ఆరోపించారు. కల్తీ కల్లు విక్రయదారుల నుండి ఎక్సైజ్ సీఐ ప్రతి నెలా భారీగా ముడుపులు (మామూళ్లు) తీసుకుంటున్నారని, ఆ మామూళ్ల మత్తులోనే అక్రమ వ్యాపారానికి కొమ్ముకాస్తు న్నారని విమర్శించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న ఈ కల్తీ భాగోతంపై అధికారులకు ఎన్నిసార్లు లిఖితపూర్వకంగా, మౌఖికంగా విన్నవించినా కనీసం కన్నెత్తి చూడకపోవడం వారి అవినీతికి అద్దం పడుతోందని వారు మండిపడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన స్థానిక ఎక్సైజ్ సీఐ, కల్తీ వ్యాపారులకు ఏజెంట్‌గా మారి ఆ వ్యాపారాన్ని మరింత ప్రోత్సహిస్తున్నారని కౌన్సిలర్లు దుయ్యబట్టారు.

**- మార్కెట్ యార్డు నుండి దుకాణాన్ని తక్షణమే తొలగించాలి..**

ప్రజా అవసరాల కోసం ఉన్న మార్కెట్ యార్డును కల్తీ కల్లుకు అడ్డాగా మార్చడం దుర్మార్గమని, అక్కడ ఉన్న కల్లు దుకాణాన్ని తక్షణమే తొలగించి, పట్టణానికి వెలుపల ఎక్కడైనా ఏర్పాటు చేసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తూ, అవినీతికి పాల్పడుతున్న ఎక్సైజ్ సీఐపై జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వార్డు ప్రజలతో కలిసి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కౌన్సిలర్లు హెచ్చరించారు.

# వరుస ఆరోపణలతో దెబ్బతింటున్న పోలీసు శాఖ ప్రతిష్ట



**- చన్‌గోముల్ ఎస్సై వ్యవహారంపై ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం**

**పరిగి, జూలై 19 :** దళితులు, గిరిజనులు, మైనార్టీలు, పేద రైతుల పట్ల ఎస్సై పక్షపాతంగా వ్యవహరి స్తున్నారని ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, అంబేద్కర్ సంఘం, గిరిజన సం ఘం, అవాజ్ సంఘల నేతలు ఆరోపించారు. శని వారం చన్‌గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, పై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా పూడూరు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అన ంతరం వారు మాట్లాడుతూ సోమన్‌గుర్తికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన పట్టా భూమి ఆక్రమణపై ఫిర్యాదు చేస్తే, ఆయ ంనపైనే ఎఫ్ఐఆర్ నెం.156/2026 నమోదు చేశారు.చన్‌గోముల్ గ్రామానికి చెందిన రాజు కేసులో నిందితులను వదిలేసి, బాధితుడిపైనే కేసు పెట్టారు. అదేవిధంగా అంగడి చిట్టంపల్లికి చెందిన గిరిజనుడు అంగోతు గణేష్ భూమి వివ దంపై స్టేషన్‌కు వెళ్తే బెదిరింపులకు గురిచేశారు. కండ్లపల్లి,కి చెందిన అయూబ్ ఖాన్ తనపై జరిగిన దాడి కేసులో ప్రధాన నిందితుల పేర్లను ఎస్సై తొలగించారని జిల్లా ఎస్పీకి లిఖితపూర్వ కంగా ఫిర్యాదు చేశారు. ఒకే అధికారిపై వేర్వేరు గ్రామాలకు చెందిన బాధితులు వరుసగా ఫిర్యాదులు చేయడం సాధారణ విషయం కాదు. ఇది పోలీసు శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తోందన్నారు. బాధితులకు న్యాయం జరగకపోతే మరియు ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని నేతలు (ఎం. వెంకటయ్య, రామకృష్ణ, బుస్స చంద్రయ్య, హెచ్. సతయ్య, ఎండీ హబీబ్, నర్సిములు) హెచ్చరించారు.

# రైల్వే స్టేషన్ లో 30 కిలోల గంజాయి పట్టివేత..



**-సిసిఎస్, పోలీసుల సంయుక్త ఆపరేషన్ సక్సెస్**

**పరిగి, జూలై 19 :** వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు జరిపిన మెగా తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సిసిఎస్ స్థానిక పట్టణ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఈ దాడికి సంబంధించిన వికారాబాద్ డీఎస్పీ అంజయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగానే మాకు అందిన పక్కా సమాచారం మేరకు వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు మెగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు 30 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిషేధిత పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తూ ప్రజల, ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి ముఠాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరి ంచారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే కేసు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు జరుప ుతు న్నాం. గంజాయి రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణకు, మత్తు పదా ర్థా ల నిర్మూలనకు ప్రజలు కూడా సహకరి ంచాలన్నారు.

# పోలీసుల చాటున మంత్రుల పర్యటన..


- పోలీసులు లేకుండా ఎమ్మెల్యే బయటకి వెళ్ళాలేని పరిస్థితి
- పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం సిగ్గుచేటు
- ఎమ్మెల్యేపై ఘాటు వాక్యాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు



**పరిగి, జూలై 19 :** మంత్రుల పర్యటన వేళ బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్.. మంత్రుల పర్యటన ముగిసే వరకు పోలీస్ స్టేషన్‌లోనే నిర్బంధం ?వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రుల రాకను నిరసిస్తూ బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకులు నిరసనలు తెలుపు తారనే ముందస్తు సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంత్రుల అధికారిక కార్యక్రమాలు, పర్యటన పూర్తిగా ముగిసిన తర్వాతే అరెస్ట్ చేసిన నాయకులను పోలీసులు విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల ఘాటు విమర్శలు పోలీస్ స్టేషన్ నుండి విడుదలైన అనంతరం బీఆర్ఎస్ నాయకులు స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, పర్యటనకు వచ్చిన మంత్రులపై వారు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా ఈ పాలన సాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే పోలీసులను అడ్డుపెట్టుకుని మమ్మల్ని అక్రమంగా అరెస్ట్ చేయించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ, ముందస్తు అరెస్టులకు పాల్పడటం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.పరిగి నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం రాజకీయ కక్షసాధింపులకే కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల నిలదీతలను తట్టుకోలేకే మంత్రులు పోలీసుల పహా రాలో పర్యటనలు చేస్తున్నారని, ప్రజల్లోకి రావడానికి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.పోలీసుల అక్రమ అరెస్టులకు తాము భయపడేది లేదని, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు మీది గడ్డ శ్రీనివాస్, బి రవికుమార్,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, పార్టీ నాయకులు ఆనెం ఆంజనేయులు, ఇక్బాల్, బలాల, కుమార్, నరేశ్, హరి, తదితరులు ఉన్నారు

# ఓటర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి..

**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**పరిగి, జులై 19 :** ఎన్నికల కమీషన్ చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను సమగ్ర వివరాలతో సకాలంలో బీఎల్ఓలకు అందించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విష్వేశ్వర్ రెడ్డి సూచించారు. పరిగి మున్సిపాలిటీలోని 18వ వార్డు పరిధిలో గల 210, 211, 212 పోలి ంగ్ బూత్ లలో బీజేపీ నాయకులు క్షేత్ర స్థా యిలో పరిశీలించారు. వికారాబాద్ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద రావు,లు ఈ బూత్‌లను సందర్శించారు.నాయకులు క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, మరియు డిజిటైజేషన్ ప్రక్రియలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓలైన మహేందర్, విజయలక్ష్మి, లక్ష్మి, యాదమ్మలతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రింది ముఖ్య సూచనలు చేశారు: అర్హత గల ప్రతి వ్యక్తికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చూడటంతో పాటు, వాటిని సమగ్ర వివరాలతో నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించి, సకాలంలో డిజిటైజేషన్ పూర్తి చేయాలి. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం కోసం పార్టీకి చెందిన బిఎల్ఎలు, ప్రభుత్వ బిఎల్ఓలకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.ఆర్ నియోజకవర్గ కన్వీనర్ కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్, బిఎల్ఎ వెంకటేష్, కుల్కచర్ల సర్పంచ్ అంజిలయ్య, మహిపాల్, మల్లేష్, వెంకటేష్ తదితరులు

# ఆశ్రమం ముసుగులో గంజాయి దందా..

- బాబాల గుట్టు రట్టు చేసిన పోలీసులు..
- ముగ్గురిపై కేసు నమోదు ?



**పరిగి, జూలై 19 :** ఆశ్రమం ముసుగులో గంజాయి సాగు పోలీసుల దాడిలో.. బాబాల గుట్టు రట్టు 36 గంజాయి మొక్కలు స్వాధీనం, వికారాబాద్ జిల్లా యాలాల మండలం గోవిందరావుపేట గ్రామ శివారులో సం చలన ఘటన వెలుగుచూసింది. శనివారం స్థానికుల సమాచా రంతో రెవెన్యూ, ఎక్సైజ్ శాఖలతో కలిసి ఉమ్మడిగా దాడులు చేసిన పోలీస్ బృందాలు, 2 నుండి 8 అడుగుల ఎత్తు పెరిగిన 36 గంజాయి మొక్కల కలకలం నిందితులు రాజస్థాన్‌కు చెందిన జై శ్రీరామ్ గిరి, సాధ్వి సంగం గిరి, గా గుర్తింపు ల్యాండ్ ఓనర్ పప్పులాల్ కుమావత్‌ను నిందితుడిగా చేర్చిన పోలీసులు. నిందితులపై ఎన్ డి పి ఎస్. యాక్ట్ కింద కేసు నమోదు, గంజాయి మొక్కలతో పాటు మొబైల్ ఫోన్ స్వాధీనం


**- దైవచింతన పేరుతో ఆశ్రమంలో గంజాయి సాగు..**

దైవ చింతనతో ఉండాల్సిన ఆశ్రమం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న గంజాయి తోటను పోలీసులు ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు.. టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా పర్యవేక్షణలో తాండూర్ పోలీస్, ఎక్సైజ్ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఈ మెరుపు దాడి నిర్వహించారు. గోవిందరావుపేట సర్వే నెం. 410లోని ఆశ్రమ ప్రాంగణంలో రహస్యంగా పెంచుతున్న 2 నుండి 8 అడుగుల ఎత్తున్న 36 గంజాయి మొక్కలను సుమారు 28 కిలోల బరువు పోలీసులు వేర్లతో సహా పెకలించి స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో రాజస్థాన్‌కు చెందిన జై శ్రీరామ్ గిరి (43), సాధ్వి సంగం గిరి (45) లతో పాటు ఆ భూమి యజమాని పప్పులాల్ కుమావత్‌పై యాలాల పోలీస్ స్టేషన్‌లో ఎన్ డి పి ఎస్. యాక్ట్ కింద కఠినమైన కేసు నమోదు చేశారు.

**- గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవు.. జిల్లా ఎస్పీ**

వికారాబాద్ జిల్లాలో గంజాయి సాగు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగంపై మాది. జీరో టాలరెన్స్ పాలసీ. ఆశ్రమాల ముసుగులో వచ్చినా, మరే రూపంలో వచ్చినా చట్టం ముందు అందరూ సమానులే. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహం మెహ్రా తెలిపారు. ?యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి మాదకద్రవ్యాల కట్టడికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలన్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి సాగు లేదా అమ్మకాల సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ, జిల్లా పోలీసులకు గానీ సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచుతాం. సమర్థవంతంగా పనిచేసిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, తాండూర్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డిలతో పాటు ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఉపయోగపడే యోగాసనాలు ఇవే..



ఊపిరితిత్తులు శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించడంతోపాటు కార్బన్ డయాక్సైడ్‌ను బయటకు పంపే కీలక అవయవాలు. ఊపిరితిత్తుల సామర్థ్యం (లంగ్ కెపాసిటీ) బాగుంటే రోజువారీ పనులు, వ్యాయామం, మెట్లు ఎక్కడం, నడక, నిద్ర వంటి కార్యకలాపాల సమయంలో శ్వాస సులభంగా ఉంటుంది. అయితే కాలుష్యం, ధూమపానం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, తప్పు భంగిమ (పోశ్చర్) వంటి కారణాల వల్ల కాలక్రమేణా ఊపిరితిత్తుల పనితీరు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో కొన్ని యోగా ఆసనాలను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఛాతీ విస్తరించి, శ్వాసక్రియ మెరుగుపడటంతోపాటు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# రొంపేడు సబ్ స్టేషన్ శంకుస్థాపనకు రానున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**- ఏర్పాట్లను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ రాంబాబు మండల పార్టీ అధ్యక్షులు రామ్ మహేష్**

**ఇల్లందు న్యూస్ :-** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామపంచాయతీలో ఆదివారం నూతనంగా నిర్మాణం చేపట్టనున్న 33/11 కే వి సబ్ స్టేషన్ శంకుస్థాపన సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం కార్యక్రమ ఏర్పాట్లను ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ్ మహేష్ శనివారం పరిశీలించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి తాళ్ల గూడెం రోడ్డు శంకుస్థాపన, మద్దులపల్లి లో 33 / 11 కెవి సబ్స్టేషన్,టేకులపల్లి మండల కేంద్రంలో 33 /11 కేవి .వి సబ్



స్టేషన్, ముత్యాలంపాడు లో 33/11 కెవి సబ్స్టేషన్ ల నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్టు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు అన్ని వర్గాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ గుగులోత్ నాగార్జున, నాయకులు పూనెం సురేందర్, ధనసరి రాజు, తాటి రాంబాబు,శ్రీను, విద్యుత్




శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత భూక్య రవి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఇల్లందు న్యూస్ :-** ఇటీవల ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవి నాయక్ గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన విషయం తెలుసుకొని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి
కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చి భరోసా కల్పించారు.వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,ఇల్లందు మండలం కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మండల రాంమహేష్, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగిరి జ్యోత్స్న

**ఇల్లందు న్యూస్:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ, ఇల్లందు పట్టణ ప్రాంత ఒకటో వార్డుకు చెందిన బాసాని నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురవగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు నాగేశ్వరరావు ని ఇటీవల ఫోన్లో పరామర్శించారు.ఇదే విషయాన్ని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగిరి. జ్యోత్స్న దృష్టికి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ముద్ర వంశీ , ఖమ్మం జిల్లా నాయకులు కేతినేని.హరీష్, టీడీపీ నాయకులు సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న జ్యోత్స్న ఆదివారం ఖమ్మం మమత హాస్పిటల్ కు విచ్చేసి, చికిత్స పొందుతున్న నాగేశ్వరరావు ని పరామర్శించి రెండు గంటలసేపు మాట్లాడి మనోధైర్యాన్ని నింపారు. పార్టీ ఎప్పుడు కార ్యకర్తలకు అండగా ఉంటుందని, పార్టీ కార్యకర్తలను



కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ తీసుకుంటుందనిఆమె హామీ ఇచ్చారు.ట్రీట్మెంట్ అందిస్తున్న వైద్యులతో మాట్లాడి ఆరోగ్య వివరాల పై వాకబు చేసి కావలసిన మెరుగైన వైద్య సహాయము అందించాలని కోరారు.ఆరోగ్యం నిలకడగా అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరికి తీసుకెళ్తానని హామీ ఇచ్చి, నాగేశ్వరరావు కు మనో ధైర్యాన్ని కల్పించారు. నాగేశ్వరరావు కుమారులు బసానీ నవీన్ తొ వారి తల్లి తో మాట్లాడి ఏ అవసరం వచ్చినా వంశీ ద్వారా హరీష్ ద్వారా తన దృష్టికి తీసుకురావాల్సిందిగాఆమె సూచించారు.ఈ విషయమై ముద్రగడ వంశీ, సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తకు కష్టం రాగానే తమ కుటుంబ సభ్యులుగా భావించి పరమర్శించేదుకు విచ్చేసినందుకు జ్యోత్స్నకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.జ్యోత్స్న పార్టీ కోసం, కార్యకర్తల క్షేమం కోసం ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటారని పేరొ క్న్నారు.ఇలాంటి నాయకులు ఎందరికో ఆదర్శమని పేర్కొంటూ జోత్స్నకు ముద్రగడ వంశీ, సర్పంచ్ చందావత్ రమేష్ బాబు చిరు సన్మానంతో సత్కరించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా నాయకురాలు పావని , వరలక్ష్మి, సాల్మన్ రాజు,బాబు,తెలుగునాడు విద్యార్థి సమాఖ్య నాయకులు దాసరిగోపాలకృష్ణ , మట్టల రత్నాకర్ , గోగ్గల రాజేష్ , కామ ప్రణయ్ , శ్రీ వేద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం ఎం.ఎల్.ఎ కనకయ్య



**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు పట్టణంలోని 11వ వార్డు వెంగల రావు కాలనీ లో అవార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మీ ఈశ్వర్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎం.ఎల్. ఎ కోరం కనకయ్య ,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, లబ్ధిదారురాలు ప్రణయ ఆహ్వానం మేరకు ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ఇల్లందు నియోజకవర్గం లో సుమారు 3500 ఇందిరమ్మ ఇళ్లను నీరు పేదలకు అందించామని,ఇల్లందు పట్టణంలో 360 ఇళ్లకు గానూ ఇప్పటికే 60 ఇందిరమ్మ గృహాలు ప్రారంభించుకున్నామన్నారు మిగతావి కూడా వివిధ దశలలో కట్టుబడి జరుగుతుందని త్వరలోనే అవి పూర్తి కూడా పూర్తి అవుతాయని తెలిపారు. ఇవే కాక మరో 3 పర్యాయాలు ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని,వాటిని నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందిస్తామన్నారు.11వ వార్డ్ కు రేషన్ షాప్ ను మంజూరు చేయాలని 11వ వార్డ్ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి వినతి పత్రం ఎమ్మెల్యేకు చైర్పర్సన్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సందీప్,ఎ.ఈ స్వాతి,వార్డ్ ఆఫీసర్ మమత,14వ వార్డ్ కౌన్సిలర్ నిరుడు ఉపేంద్ర,15వ వార్డ్ కౌన్సిలర్ సోనిబాయి కోరి,కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి,పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు బొల్ల సూర్యం, పట్టణ మహిళా సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాలి పల్లి స్వరూప, వేములవాడ సర్పంచ్ బానోత్ శారద,ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు గోచికొండ శ్రీదేవి,ఎల్లయ్య, లకేశ్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సుదర్శన్ కోరి, శివలాల్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ విహారం రమణమూర్తి పై దాడి చేసిన కాష్యపరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

**- జై భారత్ వెలిమిశెట్టి వీరన్న**






**ఇల్లందు న్యూస్ :-** విజయ విహారం రమణమూర్తి పై దాడి జరిపిన కశ్యప రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జై భారత్ బీసీ పోరాట రాష్ట్ర అధ్యక్షులు వెలిమి శెట్టి వీరన్న ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక గోవింద్ సెంటర్లో ఆదివారం శాంతియుత నిరసన కార్యక్రమం జరిగింది. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెనిమిశెట్టి వీరన్న మాట్లాడుతూ విజయ విహారం పత్రిక వ్యవస్థాపకులు, విప్లవ వేదిక జై భారత్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి రమణమూర్తి బి ఆర్ కె చానల్ ఏర్పాటు చేసిన డిబేట్లో మాట్లాడుతూ పేపర్లో వచ్చినటువంటి కటింగ్ చూపెడుతూ శ్రీకృష్ణుని బొమ్మ ను తీసి నరేందర్ మోడీ ముఖం పెట్టడం హిందువుల యొక్క మనోభావాలు దెబ్బ తిన్నాయి అని అంటుండగానే రమణమూర్తి పై లైవ్ లో ఒక హిందూ మతోన్మాది కష్యపు రెడ్డి చెప్పుతో కొట్టడం జరిగిందని ఈ అమానుష దాడిపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండిం చాలని కోరుతూ ఆదివారం ఇల్లందులో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని వీరన్న తెలిపారు. పేపర్లో వచ్చిన శ్రీకృష్ణుని తల తీసి నరేంద్ర మోడీ ఫోటోలు పెట్టడం హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనని పేర్కొంటుండగా ఈ సంఘటన జరగటం ప్రజాస్వామ్య భావ ప్రకటనకు నోటికి కుట్లు వేయడమేనని అన్నారు. రాష్ట్ర మొత్తం ఈ సంఘటనను వేలాది మంది ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినప్పటికీ దాడికి పాల్పడ్డ కశ్యపు రెడ్డిని అరెస్ట్ చేయకపోవడం పోలీసుల పనితీరు ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో
జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెలిమిశెట్టి వీరన్న, మన్యం మోహన్ రావు, కేవిపీఎస్,టి.శ్రీనివాసరావు ఎం వసంతరావు, ఆవాజ్ నయీం బేగ్,ఆర్ , బి, జై, రాజు,ధనసరి రామ్మూర్తి,సుధీర్, కీన్ టైలర్ సింగు నాగేశ్వరరావు, టైలర్ నాగేశ్వరరావు, సింగు,వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ కౌసల్య జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు జే కే 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఇల్లందు న్యూస్:-** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం ఇల్లందు జెకె బస్టాప్ వెనుక భాగంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవనాన్ని సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమర్జెన్సీ వార్డును కిందనే ఉంచాలని, ఎమ్మెల్యే తెలిపారు. ప్రజెంట్ ఉన్న ఆస్పత్రిలో 108 అంబులెన్స్ కాకా ఎమర్జెన్సీ అంబులెన్స్లను ఏర్పాటు చేయాలని,వివిధ రోగాలకు సంబంధించి సరిపడ మందులను ఏర్పాటు చేయాలని, డిప్యూటీ సివిల్ సర్జన్ ను ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని ఇటీవల ఆరోగ్యశాఖ మంత్రిని కలిసినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం వేగంగా కొనసాగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కోరంకనకయ్య వివరించారు.

ఎమ్మెల్యే కోరం కనకయ్య డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నిర్మాణ పనులకు సంబంధించి పలు సూచనలు చేసి, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ఆసుపత్రి భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు వేసా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు,డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెన్ట్ డాక్టర్ హర్షవర్ధన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్ల సూర్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రా మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్, మడుగు సాంబమూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిల్లా శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి, కార్తీక్ ,టీజీఎంఐడీసీ డీఈ ఏఈ , నిర్మాణ కాంట్రాక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బయటి ఆహారం ఎక్కువగా తింటున్నారా.. అయితే జాగ్రత్త..

వర్షాకాలంలో జీర్ణాశయ, పేగుల ఇన్ఫెక్షన్ల ప్రమాదం గణనీయంగా పెరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ కాలంలో అతిసారం, వాంతులు, కడుపు నొప్పి, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలతో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వర్షాల కారణంగా తాగునీటి వనరులు కలుషితమవడం, బ్యాక్టీరియా, వైరస్లు, పరాన్నజీవులు వేగంగా వ్యాప్తి చెందేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడటం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉంటాయి.వ ర్షాకాలంలో అధిక తేమ, తడి వాతావరణం కారణంగా సూక్ష్మజీవులు వేగంగా వృద్ధి చెందుతాయి. భారీ వర్షాల సమయంలో మురుగునీరు తాగునీటిలో కలిసిపోవడం వల్ల జీర్ణాశయ సంబంధిత ఇన్ఫెక్షన్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఇన్ఫెక్షన్లకు ఎక్కువగా గురవుతారు. వర్షాకాలంలో ఆహారం సులభంగా కలుషితమవుతుంది. సరిగా నిల్వ చేయని ఆహారం, పూర్తిగా ఉడకని పదార్థాలు లేదా అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారైన ఆహారంలో బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది.బయటి ఆహారంతో ముప్పు..రోడ్ల పక్కన అపరిశుభ్రంగా విక్రయించే ఆహారం, ముందే కోసి బహిరంగంగా ఉంచిన పండ్లు, శుభ్రంగా కడగని పచ్చి కూరగాయలు, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయని పాల ఉత్పత్తులు ఈ కాలంలో కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వర్షాల సమయంలో నిల్వ నీరు, పారిశుద్ధ్య లోపాలు, రద్దీ ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం కూడా ఇన్ఫెక్షన్ల వ్యాప్తికి దోహదం చేస్తాయి. ముఖ్యంగా వర్షపు నీటికి గురయ్యే స్ట్రీట్ ఫుడ్పై ఈగలు, దుమ్ము, కలుషిత నీటి ప్రభావం



ఎక్కువగా ఉండటంతో వాటిని తీసుకోవడం ప్రమాదకరం. పేగు ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు తరచూ విరేచనాలు, వికారం, వాంతులు, కడుపు నొప్పి లేదా మంట, ఉబ్బరం, అజీర్ణం, జ్వరం, ఆకలి తగ్గడం, నీరసం, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు రెండు రోజులకుపైగా కొనసాగినా, తీవ్ర డీహైడ్రేషన్, మలంలో రక్తం లేదా అధిక జ్వరం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి.తెలియని చోట్ల నీళ్లను తాగొద్దు..వర్షాకాలంలో తాగునీటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఫిల్టర్ చేసిన, మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి. వరదలు లేదా నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో తెలియని వనరుల నుంచి నీరు తాగకూడదు. చేతుల పరిశుభ్రత కూడా అత్యంత కీలకం. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్కు దూరంగా ఉండాలి. బయట బహిరంగంగా ఉంచిన, ముందే కోసిన లేదా మూత లేకుండా విక్రయించే ఆహారాన్ని తినకూడదు. వీలైనంత వరకు తాజాగా వండిన వేడి ఆహారాన్నే తీసుకోవడం సురక్షితం.బయటి ఆహారాన్ని నివారించాలి..పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో బాగా కడిగి తినాలి. సాధ్యమైనంత వరకు పండ్ల తొక్క తీసి తినడం మంచిది. తేమ ఎక్కువగా ఉండే ఈ కాలంలో ఆహారం త్వరగా పాడవుతుంది. అందువల్ల ఎక్కువసేపు బయట ఉంచిన ఆహారం లేదా వండిన తరువాత చాలా సేపు నిల్వ ఉంచిన వంటకాలను తినకుండా, తాజాగా వండిన ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, మాంసాహార పదార్థాలు, వండిన ఆహారం వంటి త్వరగా పాడయ్యే పదార్థాలను వెంటనే ఫ్రిజ్లో నిల్వ చేయాలి. సరైన నిల్వ విధానం బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుని ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీంతో రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. ముఖ్యంగా విరేచనాలు ఉన్నప్పుడు శరీరంలో నీటి లోపం రాకుండా తగినంత ద్రవాలు తీసుకోవడం ఎంతో అవసరం. ఈ సీజన్లో ముఖ్యంగా బయట ఆహారాన్ని నివారించడం వల్ల అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# భారత తుది జట్టులో మార్పులు

● తుది జట్టులోకి కేఎల్ రాహుల్



మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఆదివారం మూడో వన్డే జరగనుంది. తొలి వన్డేలో భారత్ గెలిస్తే.. రెండో వన్డేలో ఇంగ్లండ్ నెగ్గింది. దాంతో సిరీస్ విజేత మూడో వన్డేలో తేలనుంది. క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్‌లో ఈ పోరు జరగనుంది. , ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రెండో వన్డేకు దూరమైన కేఎల్ రాహుల్ మూడో వన్డే కోసం తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యం కారణంగా అతడు రెండో వన్డేకు దూరమయ్యాడు. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం మూడో వన్డే ఆడటం పక్కా. అదే జరిగితే ఇషాన్ కిషన్ పక్కకు తప్పుకోవాల్సిందే. ఇక మరో మార్పు కూడా జరగనుంది. రెండో వన్డే మ్యాచ్ ఆడుతున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతను మూడో వన్డేలో ఆడే అవకాశాలు లేవు. అతడి స్థానంలో హర్ష్ దూబే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ అధికారికంగా తెలిపింది. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ విషయాన్ని గిల్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ప్రిన్స్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే మాత్రం ప్రసిద్ధ్ కృష్ణ తప్పుకోవాల్సి ఉంటుంది. అయితే అది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇక మరోవైపు రోహిత్ శర్మపై కూడా చాలా వార్తలే నడుస్తున్నాయి. చివరి వన్డే అంటూ కొందరు.. అబ్బే అదేం లేదంటూ బీసీసీఐ ఖండించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పటికే రోహిత్ శర్మ పేరెంట్స్ లండన్ చేరుకున్నారని సమాచారం. ఏదో జరుగుతుందని లేకపోతే పేరెంట్స్ ఎందుకు వెళ్తారంటూ సరికొత్త ప్రచారం మొదలైంది. టీమిండియా తుది జట్టు (అంచనా): శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, శివమ్ దూబే, హర్ష్ దూబే, అక్షర్ పటేల్, బుమ్రా, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్

# రోహిత్ రిటైర్ ప్రచారంలో నిజం లేదు

● బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా

తొలి రెండు వన్డేల్లో రోహిత్ శర్మ విఫలం అయ్యాడు. దాంతో అతడి రిటైర్మెంట్‌పై వార్తలు జోరుగా వచ్చాయి. మూడో వన్డే చివరిదంటూ కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే బీసీసీఐ పెద్దలతో రోహిత్ శర్మ సమావేశం అయినట్లు.. వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల్లో రోహిత్ శర్మ లేనట్లుగా వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు బీసీసీఐ తెలిపినట్లు.. మూడో వన్డే అనంతరం రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వీటిపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకబోతున్నాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టత ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో వన్డే మ్యాచ్ తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్నవన్నీ కేవలం అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. రోహిత్ శర్మ భవిష్యత్తు గురించి జరుగుతున్న చర్చలపై దేవజిత్ సైకియా పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఆదివారం లార్డ్స్‌లో జరిగే మ్యాచ్ రోహిత్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు. జట్టు మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదు. రోహిత్ భారత్ తరపున వన్డేల్లో కొనసాగుతాడు. రాబోయే సిరీస్‌లకు కూడా అతడు అందుబాటులో ఉంటాడు" అని తెలిపారు. వన్డే జట్టులో రోహిత్ రెగ్యులర్ సభ్యుడని, సోషల్ మీడియాలో వచ్చే ఊహాగానాలను అభిమానులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జట్టు ప్రణాళికల్లో ఉన్నంత కాలం రోహిత్ సేవలు టీమిండియాకు అందుతాయని స్పష్టం చేశారు. మరోవైపు, రోహిత్ శర్మ భవిష్యత్తుకు సంబంధించిన అంతర్గత సమాచారం మీడియాకు లీక్ కావడంపై బీసీసీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.



ఎట్టి పరిస్థితుల్లోనూ జట్టుకు సంబంధించిన విషయాలపై మీడియాతో సంభాషించవద్దని బోర్డు సెలక్టర్లకు గట్టిగా సూచించింది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవడమే తన తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే కెప్టెన్‌గా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలను అందించిన రోహిత్, ఆటగాడిగా వన్డే ప్రపంచ కప్‌ను కూడా ముద్దాడాలని చూస్తున్నాడు. అయితే, 40 ఏళ్లకు చేరువవుతున్న రోహిత్ శర్మ స్థానంలో, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే జట్టులో సిద్ధం చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనికి తోడు గత రెండు వన్డే మ్యాచ్‌ల్లో రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో, గంభీర్-రోహిత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, అందుకే లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ వీడ్కోలు పలుకుతాడని ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రస్తుతానికి బీసీసీఐ ఇచ్చిన వివరణతో రోహిత్ భవిష్యత్తుపై అభిమానుల్లో ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.

# జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు



భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21-19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15-10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 10-5తో ముందంజ వేసింది. అయితే చైనా స్టార్ కూడా పోరాటాన్ని కొనసాగిస్తూ స్కోరును సమం చేసే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య 51 షాట్లతో సాగిన సుదీర్ఘ ర్యాలీ ప్రేక్షకులను అలరించింది. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో స్కోరు 19-19 వద్ద సమమైంది. అలాంటి ఒత్తిడి పరిస్థితుల్లో సింధు తన అనుభవాన్ని ప్రదర్శించి వరుస రెండు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా కనిపించింది. నెట్ దగ్గర చురుకైన ఆటతో పాటు క్రాస్ డ్రాప్ షాట్లతో యుఫీయ్‌ను ఇబ్బంది పెట్టింది. విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలో నిలిచిన సింధు, ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించింది. స్కోరు 15-10 వద్ద ఉండగా యుఫీయ్ గాయం తీవ్రత పెరగడంతో మ్యాచ్‌ను కొనసాగించలేక వెనుదిరిగింది. ఈ విజయంతో పీవీ సింధు రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికింది. ఆమె చివరిసారి 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీలో ఫైనల్ ఆడి టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత పలు టోర్నీల్లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ ఫైనల్‌కు చేరలేకపోయింది. ప్రస్తుతం జపాన్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరడం ద్వారా మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకుంటున్న సంకేతాలు ఇచ్చింది.

# ఫుట్‌బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం



వీటిలో 30 రింగ్స్.. విజేత జట్టు సభ్యుల (ప్లేయర్స్, స్టాఫ్) కోసం రిజర్వ్ చేశారు. మిగిలిన సుమారు 1,996 రింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ కోసం అమ్మబోతున్నారు. ఇప్పటి వరకు అధికారిక ధర ప్రకటించలేదు. ఒక్కో రింగ్ సుమారు వి25,000 (సుమారు ?21 లక్షలు) ఉండవచ్చని అంచనా ఉంది. బంగారు, డైమండ్స్, సఫైర్స్‌తో తయారైన లగ్జరీ రింగ్ కాబట్టి ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రతి రింగ్ ఇండివిడ్యువల్‌గా నంబర్ చేసినది. ఇది టోర్నమెంట్‌ను స్మరించుకోవడానికి ఒక ప్రత్యేక సంకేతం. ఫిఫా ఈ చర్యను అమెరికన్ స్పోర్ట్స్‌లోని చాంపియన్‌షిప్ రింగ్స్ సంప్రదాయం నుంచి ప్రేరణ పొంది ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ఫుట్‌బాల్ ప్రపంచాన్ని కదిలించింది. కొందరు ఫ్యాన్స్ దీనిని స్వాగతించగా, మరికొందరు ఫుట్‌బాల్‌కు అమెరికన్ ఇన్‌ఫ్లుయెన్స్ అని విమర్శించారు. అయినప్పటికీ, విజేతలు.. ట్రోఫీ, గోల్డ్ మెడల్స్‌తో పాటు ఈ రింగ్స్‌ను కూడా అందుకోవడం చరిత్రాత్మకం అవుతుంది. రింగ్ డిజైన్‌లో ఫిఫా వరల్డ్ కప్ లోగో, తద్వారా ఈ రింగ్ ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందుతుంది. ఈ ప్రకటన ఫిఫా ఆర్గనైజేషన్ ద్వారా జూలై 16-17న

ఫిఫా అధికారిక ప్రకటన ప్రకారం, జులై 19న న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో జరిగే స్పెయిన్ జం అర్జెంటీనా ఫైనల్ విజేత జట్టు సభ్యులు బెస్పోక్ (కస్టమ్) చాంపియన్‌షిప్ రింగ్స్‌ను అందుకోనున్నారు. ఇవి ఫిఫా పోటీల్లో ఇప్పటివరకూ ఎప్పుడూ ఇవ్వని మొదటి రింగ్స్. రింగ్ ఒక వైపు ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీని, మరో వైపు విజేత జట్టు గుర్తింపును ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. బంగారు రంగులో, నీలి సఫైర్స్, డైమండ్స్‌తో అలంకరించిన ఈ రింగ్స్ అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. మొత్తం 2,026 లిమిటెడ్ ఎడిషన్ రింగ్స్ తయారుచేశారు.

వెలువడింది. ఈ టోర్నమెంట్.. హోస్ట్ దేశాలైన కెనడా, మెక్సికో, ఖూూలో జరుగుతోంది. ఫైనల్‌లో స్పెయిన్ (యూరో చాంపియన్స్), అర్జెంటీనా (డిఫెండింగ్ చాంపియన్స్) మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ రింగ్స్ విజేతల గౌరవాన్ని మరింత పెంచుతాయని ఫిఫా తెలిపింది. ఫ్యాన్స్ ఈ రింగ్స్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇవి కలెక్టర్స్ ఐటెమ్‌గా మారవచ్చు. ఫిఫా ఈ కొత్త ట్రెండ్‌తో వరల్డ్ కప్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాలని భావిస్తోంది. మొత్తంగా, ఇది ఫుట్‌బాల్‌లో ఆధునికీకరణకు ఉదాహరణ.

# రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

## ఆర్‌సీ 17 పట్టాలెక్కనుందని ప్రచారం



ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రియాంక చోప్రా బర్త్‌డే

## విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల



మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

## ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్



రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును సృష్టించింది. అభిమానులు ఈ పోస్టర్‌ను భారీ స్థాయిలో షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఒక డిజిటల్ వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికార్డును కాదు, తన సొంత రికార్డునే బద్దలు కొట్టారు. గతంలో 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ 5.19 లక్షల షేర్లతో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు 'ఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ ఆధిపత్యం మరింత బలపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్ అభిమానులను అంతగా ఆకట్టుకోవడానికి ప్రధాన కారణం అందులో కనిపించిన ప్రభాస్ లుక్. ఒక వార్ ÷ట్ లో గాయాలతో కూర్చుని ఉన్న ఆ రూపం చాలా క్రేజీగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్‌కు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ లుక్‌తో వచ్చిన ఈ రికార్డు సినిమా చుట్టూ ఉన్న హైప్‌ను మరింత పెంచింది. ప్రభాస్ అభిమానులతో పాటు, సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియడ్ వార్ డ్రామాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఇప్పటికే 'ఫౌజీ' సృష్టిస్తున్న సంచలనం చూస్తుంటే, ఈ సినిమా కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా

# మరోమారు వార్తల్లో నటి నమిత

## స్లిమ్‌గా మారిన ఫోటోలతో నెటిజన్ల ఆసక్తి



ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత స్లిమ్‌గా మారారు ఏంటి?, నిజంగా ఇది నమితేనా?, స్టైలిష్ లుక్ అదిరిపోయింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా మంది ఆమె కొత్త లుక్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నమిత సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. కన్నడ, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'సొంతం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. 'ఒక రాజు ఒక రాణి', 'ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి', 'బిల్లా', 'నాయకుడు', 'సింహా', 'మన్యం పులి' వంటి చిత్రాల్లో నటించారు. ముఖ్యంగా బాలకృష్ణ నటించిన 'సింహా' సినిమాలో ఆమె గ్లామర్, నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెళ్లి అనంతరం సినిమాలకు విరామం ఇచ్చిన నమిత గత కొన్నేళ్లుగా పూర్తిగా కుటుంబ జీవితానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే తాజాగా ఆమె ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి సరికొత్త లుక్‌లో కనిపించడంతో.. త్వరలోనే మళ్లీ వెండితెరపై రీఎంట్రీ ఇవ్వబోతున్నారా? అనే చర్చ సినీ వర్గాల్లో మొదలైంది. అయితే దీనిపై నమిత నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# బేబీ బంప్‌తో రెబా మోనికా



తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సామజవరగమన' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నవ్వుతో సౌత్ ఇండియాలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ నటి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. థాయిలాండ్‌లోని పుకెట్ బీచ్ రిసార్ట్‌లో రెడ్ కలర్ ప్రింటెడ్ మ్యాక్సీ డ్రెస్ ధరించి, తన బేబీ బంప్‌ను చూపిస్తూ ఆమె దిగిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.ఆ హీరోయిన్ స్ట్రాంగ్ మెసేజ్ పెళ్లి తర్వాత కూడా కెరీర్‌లో దూకుడు: మోడలింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న రెబా మోనికా జాన్ ట్రెడిషనల్ శారీస్ అయినా, మోడ్రన్ వెస్ట్రన్ వేర్ అయినా చాలా స్టైలిష్‌గా క్యారీ చేస్తుంది. ఈమె 2022 జనవరిలో తన చిరకాల మిత్రుడు జోమోన్ జోసెఫ్‌ను వివాహం చేసుకున్నారు. ఇక ఇక పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంటున్న ఈ బ్యూటీ, తెలుగులో సామజవరగమన తో పాటు మృత్యుంజయ్, మ్యాడ్ స్క్వేర్ వంటి క్రేజీ చిత్రాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న రెబా, ద నాకా పుకెట్ రిసార్ట్‌లో వెకేషన్‌ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తోంది. అక్కడ బీచ్ ఒడ్డున వైబ్రెంట్ రెడ్ ప్రింటెడ్ స్ట్రాపీ మ్యాక్సీ బీచ్ డ్రెస్ ధరించి సరికొత్తగా ఫోటోలకు పోజులిచ్చింది. హై లెగ్ స్లిట్ ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె తన మెటర్నిటీ లుక్‌ను ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రదర్శించింది. ఇక ఇక ఆమె ముఖంలో కనిపిస్తున్న ప్రెగ్నెన్సీ గ్లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. "ప్రెగ్నెన్సీ గ్లో అనేది నిజంగానే అద్భుతం" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజినెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఓటిటిలోకి బాలన్..ది బాయ్



'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ - ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ - ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com